

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 4 ఫిబ్రవరి 2026

పేజీలు 10

# ఆఫీసు.. ఉందా.. మూతపడిందా?




- విధుల పట్ల అధికారుల నిర్లక్ష్యం
- వ్యవసాయ శాఖ కార్యాలయానికి తాళం
- వ్యవసాయ కార్యాలయానికి వేలాడుతున్న తాళాలు
- రైతన్న నోట్లో మట్టి కొడుతున్న వ్యవసాయ శాఖ అధికారులు
- ఎప్పుడు వచ్చినా తలుపులకు తాళాలు..!
- అధికారుల తీరుపై మండిపడుతున్న అన్నదాతలు

8 లో..

కూటమి ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' అంటూ నిధులు కుమ్మరిస్తుంటే, క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు మాత్రం ఆ ఫలాలను రైతులకు చేరకుండా అడ్డుపడుతున్నారు. నాయుడుపేట మండల వ్యవసాయ కార్యాలయ అధికారులు కార్యాలయానికి తాళం వేసి పత్తా లేకుండా పోవడం ఇప్పుడు స్థానికంగా వచ్చిన రైతులు తిరిగి వెళుతున్నారు.సాగు కాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు మరియు శాస్త్రీయ సలహాలు అందించాల్సిన కీలక సమయంలో.. కార్యాలయం గంటల తరబడి మూతపడి ఉండటంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాయుడుపేట మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ఒక ప్రభుత్వ కార్యాలయంలా కాకుండా, అధికారుల ఇష్టారాజ్యంగా నడుస్తోంది. ఇక్కడ కార్యాలయం తెరిచి ఉండటం అరుదు.. తాళం వేసి ఉండటం రివాజుగా మారిపోయింది. ఏదైనా పని మీద రైతులు వస్తే "అధికారులు ఫీల్డ్ విజిట్‌లో ఉన్నారు" లేదా "మీటింగ్‌లో ఉన్నారు" అనే సాకులు తప్ప, రైతులకు కనీస సేవలు అందడం లేదు.మండలంలోని మారుమూల గ్రామాల నుంచి వందల రూపాయలు ఆటో ఛార్జీలు పెట్టుకుని వచ్చిన రైతులు, తాళం వేసిన తలుపులను చూసి నిరాశతో వెనుదిరుగుతున్నారు.



ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ.. ప్రజా సేవను గాలికొదిలేసి.. ఏకంగా కార్యాలయానికే తాళం వేసి నాయుడుపేట వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది.నాయుడుపేట మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారుల పనితీరు 'తాళం' పడింది. రైతాంగానికి సాగు సలహాలు, ప్రభుత్వ పథకాలను చేరవేయాల్సిన కార్యాలయం పనివేళల్లో కూడా మూతపడి ఉండటం స్థానిక రైతుల్లో తీవ్ర అసహనాన్ని కలిగిస్తోంది.

నాయుడుపేట, మేజర్‌న్యూస్



# కోటలో అధిక ధరలకు స్టాంపు విక్రయాలు

**కోట, మేజర్‌న్యూస్** కోట పట్టణంలో స్టాంపు వండర్లు స్టాంపు పేపర్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్టాంపు పేపరు ధన కన్నా అదనంగా వసూలు చేస్తున్నారు. 20 రూపాయల స్టాంప్ పేపర్ కు మరో పది రూపాయలు అదనంగా స్టాంప్ వెండర్లు వసూలు చేస్తున్నారు. నిత్యం నోటరీ అఫిడవిట్ ల కోసం 20 రూపాయల స్టాంప్ పేపరు తప్పనిసరిగా ఉప యోగించాల్సి ఉంది. ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచు కుని పది రూపాయలు అదనంగా స్టాంప్ వండర్లు వసూలు చేస్తున్నారు. అదనంగా ఎందుకు వసూలు చేస్తున్నారు అని అడిగితే మేము కూడా బతకాలి కదా అని స్టాంప్ వెండర్లు బుకాయిస్తున్నారు. స్టాంపు విక్రయాలకు సంబంధించి ప్రభుత్వం వారికి కమిషన్ ఇస్తున్నప్పటికీ అదనంగా డబ్బులు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. వీరిపై స్టామ్స్ అండ్ రిజిస్ట్రే షన్ అధికారులు, జిల్లా రిజి స్టార్ వారు, జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకుని, వారి వెండర్ లైసెన్స్ ను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# చంద్రగిరిలో గంజాయి కలకలం

- ప్రత్యేక రెక్కి నిర్వహించిన చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ -22 కేజీల గంజాయి స్వాధీనం-ఇద్దరు యువకులు అరెస్ట్

మంగళవారం ఉదయం పూతల పట్టు నాయుడుపేట జాతీయ రహదారిలో అక్రమంగా తరలిస్తున్న 22 కేజీల గంజాయిని పోలీసులకు చెందిన ముందస్తు సమాచారంతో స్వాధీనం చేసుకొని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరి యువకులను అరెస్టు చేశారు. వివరాలు 8లో..




# చట్టాన్ని చేతిలోకి తీసుకొని ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా వదిలేది లేదు..

## జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి నందు జరిగిన విద్యార్థి నాయకుల కిడ్నాప్ ను తీవ్రంగా తీసుకున్నారు జిల్లా యస్పీ సుబ్బరాయుడు, ఐపీఎస్. మంగళవారం జరిగిన సంఘట న పై వెంటనే అడిషనల్ యస్పీ రవి మనోహర చారి ఆధ్వ ర్యం లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. గంట వ్యవధి లో కిడ్నా ప్ కాబడిన విదార్థి సంఘం నాయకులు అక్బర్, వినోద్ లను రక్షించి కిడ్నాప్ చేసిన వారితో పాటు వాహ నాలు కూడా అదుపులోకి తీసు కొన్నారు పోలీసులు. కిడ్నాప్ చేసిన వారితో పాటు చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సమగ్రమైన దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.



# రౌడీల హల్ చల్.. కిడ్నాప్ కలకలం..!

- ఎంబీయూ అరాచకాలపై ప్రశ్నించిన విద్యార్థి సంఘాలపై దాడి
- శృతిమించిన ఎంబీయూ బౌన్సర్ల అరాచకాలు.. పట్టపగలే రౌడీయిజం
- కలెక్టరేట్ వద్ద ధర్నాకు వెలుతున్న విద్యార్థి నాయకులపై దాడులు
- ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్, వినోద్లను వెంబడించి కిడ్నాప్
- గళమెత్తిన విద్యార్థి, ప్రజాసంఘాలు.. తిరుచానూరు పోలీస్టేషన్ వద్ద నిరసన
- కిడ్నాప్‌ను చేధించిన పోలీసులు..
- మోహన్బాబు, విష్ణు, పీఆర్ఓలపై కేసులు నమోదు
- నేడు విద్యార్థి సంఘాల మహాధర్నా

8 లో..

## జేమ్స్‌కు నివాళులు అర్పించిన ఎంఎల్‌ఏ



**గూడూరు, మేజర్‌న్యూస్:** చర్చి కాంపౌండ్‌లో మృతి చెందిన బల్లి జేమ్స్ ప్రభాకర్ భౌతికకాయానికి ఎంఎల్‌ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పూలమాల వేసి నివాళర్పించారు. మంగళవారం ఉదయం లూథరన్ చర్చ్ నందు బల్లి జేమ్స్ ప్రభాకర్ భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పలువురు నాయకులు కూడ ఉన్నారు.

## రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి



**వాకాడు, మేజర్ న్యూస్** ప్రస్తుత రబీ సీజన్ లో రైతులు తాము సాగుచేసుకున్న పొలాలను తానే స్వయంగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకొనే విధంగా అవకాశం కల్పించారని మండల వ్యవసాయ శాఖ అదికారిణి దీప తెలియ జేశారు. ఆపైన్స్ యాప్ ను రైతులు ప్లేబర్ నుండి నాపొలాలు' అ ఇన్స్టాలు చేసికొని తమ పాలంబ37 దాకి మీద క్లిక్ చేసి వరి రకం, సర్వేనంబరు విస్తీర్ణం తదిత కాన్ని నమోదు చేసుకోవచ్చులు. వివరించారు. ఈ సదుపాయాన్ని రైతులు అందరూ విధి తెసుకొనా తామే పంట నమోదు చేసు కోగరని విక్ష చారు మండలంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ముమ్మరంగా పంట నమోదు చేస్తున్నారని, పై అవకారం ద్వారా కూడా రైతులు నమోదు చేసుకోవ చునని వివరించారు. పంట నమోదు ద్వారా ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులు ధానం కొనుగోలు, కొనుగోలు సెడా ర్లు ద్వారా ధాన్యం అమ్ముకోవచ్చని వివరించారు.

## నేడు వాకాడులో స్పెషల్ గ్రీవెన్స్ క్లినిక్



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం స్పెషల్ గ్రీవెన్స్, క్లినిక్ కార్యక్రమం జరుగుతుందని, మండల తహసిల్దార్ సయుద్ ఇక్బాల్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాకాడు, చిట్టమూరు మండలాల నుండి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు కు ప్రజా సమస్యల మీద పరిష్కారం చూపబడుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ తెలిపారు, ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సూళ్లూరుపేట ఆర్డిఓ వస్తున్నార న్నారు, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, రెండు మండలాల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సై నిఖిల్ చేతుల మీదుగా కంటి అద్దాలు పంపిణీ



**వాకాడు,మేజర్‌న్యూస్** ఎం వి రావు ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమైనవని వాకాడు రక్షణ వలయాధికారి నిఖిల్ అన్నారు.మంగళవారం దృష్టిలోపం ఉన్న 25 మంది మహిళలు వృద్ధులను గుర్తించి వారికి ఉచితంగా ఎం వి రావు ఫౌండేషన్ దాతృత్వంతో సుమారు 20వేల రూపాయలు విలువచేసే కంటి అద్దాలను తయారు చేయించి వారికి సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఫౌండేషన్ నిర్వాహకులను సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మేరీ సునీత, జాలాది కిషోర్, ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పువరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయురాలు విజయ .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విద్యార్థులు రమేష్ ఐ కేర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మంచు మోహన్ బాబుకు శివయ్య ఆహ్వాన పత్రిక



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను మాజీ పార్లమెంట్ సభ్యులు మంచు మోహన్ బాబుకు ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు కోలా వైశాలి, బిజెపి నాయకులు కోలా ఆనంద్, ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం పాల్గొన్నారు.

# ఓవరాల్ ఛాంపియన్స్‌గా సంస్కృత వర్సిటీ

-ముగిసిన సౌత్‌జోన్ సాంస్క్రిట్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ మీట్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ వేదికగా గత నాలుగు రోజులుగా జరిగిన సౌత్ జోన్ సాంస్క్రిట్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ మీట్-2026 ఘనంగా ముగిసింది. దేశంలోని 13 వర్సిటీల నుంచి 200మంది క్రీడాకారులు పాల్గొన్న స్పోర్ట్స్ మీట్లో తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీ విద్యార్థులు పలు పోటీల లో పాల్గొని ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని సొంతం చేసుకున్నారు. మంగళ వారం వర్సిటీలో జరిగిన ముగింపు కార్యక్ర మానికి యునైటెడ్ నేషన్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ అండ్ తెలంగాణా జనరల్ సెక్రెటరీ ఎల్ జయరా ములు ముఖ్యఅతిథి విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులు అకడమిక్ విద్యతో పాటు క్రీడలలో రాణించాలన్నారు. సంస్కృత విద్యార్థులు అంతర్జా తీయ స్థాయిలో రాణిస్తే తమ తరఫున ఇంటర్నే షనల్ స్పాన్సర్షిప్ అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాకే వర్సిటీకి రెండు గోల్డ్ మెడల్స్, బెస్ట్ రీసెర్చ్ గోల్డ్ మెడల్, స్పోర్ట్స్ లో ప్రతిభ కనబరచిన వారికి రెండు క్రీడా గోల్డ్ మెడల్స్ అందజేయడం జరుగు తుందని చెప్పారు. వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృత విద్యతో పాటు విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహిం చేందుకు సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్ గత ఏడాది నుంచి నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది నుంచి అఖిల భారత స్థాయిలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని పలు విభాగాలలో ప్రతిభ చూపి పతకాలను గెలుచుకున్న క్రీడాకారులకు అతిథులు ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వి సేతురామ్, స్పోర్ట్స్ మీట్ చైర్మన్ ప్రొఫెసర్ దక్షిణామూర్తి శర్మ, డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా, రిజిస్ట్రార్ కే. వెంకటనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భాష్యం సెంట్రల్ పోటీల్లో విజేతగా శ్రీకాళహస్తి ప్రవాసిని




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం విద్యా సంస్థలు ఆధ్వర్యంలో భాష్యం లెక్సికన్ లీగ్ ఎస్పెల్‌శీడ్ ఒడిస్సీ 2025-26 సెంట్రల్ లెక్సికెన్ లెజెండ్స్ స్పెల్ బి పోటీలలో భాష్యం స్కూల్ ఏపీ మొత్తానికి తిరుపతి జోన్ శ్రీకాళహస్తి బ్రాంచ్ కి చెందిన ఎం ప్రవాసిని ఏడో తరగతికి ఛాంపియన్ గెలుపొందింది. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ చేతులు మీదుగా గోల్డ్ మెడల్, జ్ఞాపికలు పొందారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారి ఎం.ప్రవాసిని నీ ప్రశంసిస్తూ ఈ చిన్నారి ఇంగ్లీష్ లాంగ్వేజ్ లోనే కాకుండా సంస్కృతంలో భగవద్గీత పఠనంలో గతంలో ఏపీ, తెలంగాణ స్టేట్ అవార్డ్ గెలుపొందిన విషయం గుర్తు చేసుకున్నారు. శ్రీకాళహస్తి మహాశివరాత్రి సాంస్కృతి కార్యక్రమాల్లో ప్రతి సంవత్సరం భగవద్గీత పఠనం మరియు దాని అర్థాలు ఇంగ్లీషులో వివరించడం మనకు తెలిసింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు చిన్నారి ప్రవాసినిని అభినందించారు.

## రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ - తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** రాజముద్రతో కూడిన రైతులు పట్టాదారు పాత పుస్తకాలను పంపిణీ చేసిన రేణిగుంట మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి. మండలం తాతయ్యగుంటలువ గ్రామంలో తాసిల్దార్ మాట్లాడుతూ రైతుల భూ హక్కులకు పూర్తి భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నమని తెలిపారు. అంతరం రైతులు మాట్లాడుతూ రైతులు మా భూములపై సర్వ హక్కులు కల్పిస్తూ.. రాజముద్రతో ప్రభుత్వం నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు కూటమి ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టీడీపీ మండల అధ్యక్షుడు ముని చంద్ర రెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షా కేంద్రం మార్పు

**తిరుపతి ఎడ్యుకేషన్:** ఎస్వీయూ పరిధిలో గురువారం నుంచి ప్రారంభం కానున్న యూజీ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి స్వల్ప మార్పు చేసినట్లు పరీక్షా నియంత్రణాధికారి డాక్టర్ రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీపీఎస్సీ పరీక్ష ల నేపథ్యంలో పద్మావతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాలను ఎమరాల్డ్స్, గాయత్రి డిగ్రీ కళాశాలలకు మార్చడం జరి గిందని తెలియజేశారు. ఎస్వీడబ్ల్యూ కళాశాలలో సెంటర్ ను కేటా యించిన విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## సచివాలయం సర్వేలు నుంచి మినహాయింపు ఇవ్వాలి.. జేఎల్ఎం ఉద్యోగస్తులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో జేఎల్ఎం గ్రేడ్ -2 లు 24 గంటలు అందుబాటులో ఉంటూ ఆదివారం కూడా సెలవు అనేది లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ని అందించడానికి ప్రమాదకర పరిస్థితులలో పని చేస్తున్నా రు అని సచివాలయం సర్వేలు నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సి ఎస్ ని కోరగా వెంటనే అన్ని జిల్లాలు కలెక్టర్ లకి ఆదేశాలు జారీ చేశారు. కానీ ఇప్పుడు మళ్లీ సచివాలయం సర్వే లు చేయాలని విద్యుత్ అధికారులు ఒత్తిడి తెస్తున్నారు అని , అలాంటి రెండు రకాలు పనులు మధ్య ఒత్తిడితో ప్రమాదకర పరిస్థితులలో పనులు చేయటం తమ వల్ల కాదు అని తెలిపారు. సచివాలయః సర్వేలు చేయాల్సిన రోజుల్లో పూర్తిగా డిపార్ట్మెంట్ విధులు నుంచి మినహాయింపు ఇస్తేనే చేస్తామని , లేకపోతే సర్వేలు చేసే పరిస్థితి లేదని శ్రీకాళహస్తి సబ్ డివిజన్ జేఎల్ఎం గ్రేడ్ -2 లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



# ఎపిఎస్పిడిసిఎల్ లో పలువురికి పదోన్నతులు..



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఎపిఎస్పిడిసిఎల్ లో పలువురికి పదోన్నతులు కల్పిస్తూ ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఉత్తర్వులు జారీ చేశారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్. రామచంద్ర రావుకు చీఫ్ జనరల్ మేనేజర్ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో హెచ్ఆర్డి విభాగపు చీఫ్ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్.శోభా వాలెంటీనా దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆ బాధ్యతలను సిహెచ్ రామచంద్రరావుకు అప్పగించారు.అలాగే ఏపీఎస్పీడీసీఎల్ లో పి అండ్ఎంఎం విభాగపు చీఫ్ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించిన పి.హెచ్. జానకిరామ్ గత నెల 31వ తేదీన పదవీ విరమణ చేయడంతో ప్రాజెక్ట్ విభాగపు చీఫ్ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న జె.రమణా దేవికి పి అండ్ఎంఎం విభాగపు చీఫ్ జనరల్ మేనేజర్ గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కర్నూలు సర్కిల్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న బి.లతకు జనరల్ మేనేజర్(ఐటి ఉ ఎస్ఎపి)గానూ, కార్పొరేట్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కె.హేమలతకు సూపరింటెండింగ్ ఇంజనీర్(డిపిఇ) గానూ పదోన్నతి కల్పించారు. అదేవిధంగా సంస్థలో ఎస్. డేవిడ్ లివింగ్ స్టోన్, ఎల్. ప్రసాద్, ఎస్. కళ్యాణ్ చక్రవర్తిలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగానూ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్.లలితకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గానూ పదోన్నతి కల్పించారు. కాగా, కార్పొరేట్ ఆఫీసులో ఈ ఏడాది మార్చిలో పదవీ విరమణ కారణంగా మరో చీఫ్ జనరల్ మేనేజర్ పోస్టు ఖాళీ ఏర్పడనుంది.

# కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమంతోపాటు అభివృద్ధి ఎంతో ముఖ్యం

**- రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసిన శాసనసభ్యులు నాని**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమము శ్రేయస్సోపాటు రాష్ట్ర అభివృద్ధి ఎంత ముఖ్యమని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు. చంద్రగిరి తాసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం పట్టని గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి పేపరు కూడా వైసీపీ పార్టీ ప్రచారానికి వాడుకున్న ఘనత ఆ పార్టీకి దక్కిందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థలో మార్పులు తీసుకుని వచ్చిందని చెప్పారు. గతంలో రెవెన్యూ వ్యవస్థను కూడా వైసీపీ నాయకుల ప్రచారానికి వాడుకున్నారని...రైతుల పాస్ పుస్తకాలపై వైసీపీ నేతల ఫోటోలతో కూడిన ప్రచారం చేసుకుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఇబ్బంది కలిగించే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రద్దు చేశాడని తెలిపారు. స్వర్ణ నారావారిపల్లి పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో స్వర్ణ చంద్రగిరి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన చెప్పారు. పట్టాదారుల పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి చంద్రగిరి కి వచ్చిన ఎమ్మెల్యే నానికి తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ తాసిల్దార్ శివరామ సుబ్బయ్య కూటమి నాయకులు అధికారులు ఘన స్వాగతం పలికారు. చంద్రగిరి మండలం పరిధిలోని ఐదు గ్రామాలలో రీ సర్వే నిర్వహించారు. రెడ్డివారిపల్లిలో రీసర్వే పూర్తి చేసి 40 మంది రైతులకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా , మండల స్థాయి రెవెన్యూ అధికారులు , రైతులు , కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

## సీమ పందుల పెంపకంపై శిక్షణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** శాస్త్రీయ పద్ధతిలో సీమ పందుల పెంపకంపై మంగళవారం ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ డాక్టర్ జేవి.రమణ జ్యోతి ప్రజ్వలన చేసి సీమ పందుల పెంపకంలో నైపుణ్యాభివృద్ధి శాస్త్రీయ పరిజ్ఞానం ప్రాక్టికల్స్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీ, తెలంగాణల నుంచి 24 మంది ఔత్సాహిక రైతులు, యువత పాల్గొన్నారు. మూడు రోజుల పాటు పందుల పెంపకంపై ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శోభామణి, నిర్వాహకురాలు సుజాత, కోఆర్డినేటర్ కల్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

## ఘనంగా కైతేపల్లి పదవీ విరమణ



**గూడూరు, మేజర్ న్యూస్** చిల్లకూరు తహసీల్దార్ కైతేపల్లి శ్రీనివాస్ పదవీవిరమణ సందర్భంగా ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఘనంగా సన్మానించారు. మంగళవారం రాత్రి పివిఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ శ్రీనివాస్ పేదల పక్షపాతిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన పనితీరును కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెంచలకోన దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ తానంకి నానాజి, పట్టభిరెడ్డి, ఆడిటర్ రామచంద్రరావు, సతీష్ రెడ్డి, యశ్వంత్, వెంకటకృష్ణయ్య, కందల అర్చన, సతీష్ యాదవ్, రామచంద్రారెడ్డి, విఆర్వో ల సంఘం అధ్యక్షుడు రమణయ్య, బూతాటి శ్రీనివాసులు, అరవ పార్వతయ్య పలువురు తహసీల్దార్ లు, ఎంపిడిఓలు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## యాదమరి సహకార సంఘం నందు రైతులకు బంగారు రుణాలు అందించేందుకు చర్యలు

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాద మరి సహకార సంఘం నందు రైతులకు బంగారు రుణాలు, మరియు ఎరువులు అందించే విధంగా ఇతర వ్యాపారాలు ప్రారంభించాలని ఆబ్కాబ్ ఎజిఎం బి ప్రశాంతి యాదమరి పిఎసిఎస్ చైర్ పర్సన్ చిత్రానాయుడుకు సూచించారు. మంగళవారం జోడి చింతల యాదమరి సింగల్ విండో కార్యాలయమును పరిశీలించారు. సంఘం నందు ఎరువుల వ్యాపారము మరియు బంగారు రుణాల వ్యాపారం ఇతర వ్యాపారాలు ప్రారంభించాలని తెలిపారు. చైర్ పర్సన్ చిత్రానాయుడు స్పందిస్తూ మండల పరిధిలోని రైతులకు తక్కువ వడ్డీకి బంగారు రుణాలు, సబ్సిడీ ధరలతో ఎరువుల విక్రయము ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహకార సంఘం కార్యాలయంలోని నందు పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఎల్ సురేఖ ఆప్ కబ్ మేనేజర్ ఆర్ రఘు బాబు సూపర్వైజర్ టి ధనంజయ రెడ్డి సహకార సంఘం అధ్యక్షురాలు చిత్ర నాయుడు ఏజీఎం మరియు మేనేజర్ గారిని మరియు సహకార సంఘ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్ గుణశేఖర్, రాజేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పుచ్చలపల్లిలో పశువైద్య శిబిరం



**కోట, మేజర్ న్యూస్** కోట మండలం పుచ్చలపల్లి గ్రామంలో మంగళవారం పశువైద్య శిబిరం జరిగింది. పశుసంవర్ధక శాఖ కోవూరు ఉపసంచాలకులు, కోట పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. సుబ్రహ్మణ్యం, చెందోడు పశు వైద్యు డా.షిరాజ్ ఖాన్ డాక్టర్ ఉదయ్ చైతన్య ) ఆధ్వర్యములో పశు (గేదెలు మరియు ఆవుల) ప్రత్యుత్పత్తి ఆరోగ్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆ గ్రా మస్తులు సుముఖముగా స్పందించిన కారణముగ మాకు చాలక రాకలు అనగ చూపులు పరీక్ష, కట్టుకు రాణి గేదెలు, కట్టుకు వచ్చినను కట్టు నిలవని గేదెలు, ఈనిన తరువత టక్కువా పాల దిగుబడిలో వున్న ఆవులు,గేదెలు పాల ఉత్పతి లో సవరణ కోరకు ఖనిజ మిశ్రమం ఇవ్వడం. గేదెలు, ఆవులు, దూడలలో నట్టల నివారణ మందులు, గొర్రె లు మరియు మేకలకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ పూర్తయింది. ఈ కార్యక్రమంలో మేము 12 ఆవులకు 56 గేదెలకు చికిత్స చేసాము. దాదాపు 200 గొర్రెలు, మేకలకు నులిపురుగుల నిర్మూలన జరిగింది. నేటి జంతు ఆరోగ్య శిబిరంలో దాదాపు 19 మంది రైతులు ప్రయోజనం పొందారు.

## సీఆర్‌ఎస్ ఎదుట మజ్దూర్ యూనియన్ భారీ నిరసన

**- ఓ.పి.యస్ అమలుకు డిమాండ్**




**రేణిగుంట, మేజర్ న్యూస్:** తిరుపతిలోని క్యారేజ్ రిపేర్ షాప్ మెయిన్ గేట్ ఎదుట సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం అఖిలభారత కోర్కెల దినాన్ని భారీగా నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. శంకరరావు, అధ్యక్షులు కె. శ్రీనివాస్ పిలుపుమేరకు జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ కాళహస్తి బాబు మాట్లాడుతూ, రైల్వే కార్మికులపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఇక సహించబోమని హెచ్చరించారు. 8వ వేతన సంఘం సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, ఎన్ పి ఎస్--యూ పి ఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని యూనియన్ స్పష్టం చేసింది.

# సమిష్టి కృషితోనే పార్టీ మరింత బలోపేతం

**సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి.. పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో పాల్గొన్న చిట్టమూరు నాయకులు**





**చిట్టమూరు, మేజర్‌న్యూస్** సమిష్టి కృషితో పార్టీ మరింత బలోపేతం చేద్దామని వైఎస్ఆర్సీపీ చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. ఆ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆ పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త,ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ తో కలిసి సన్నారెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు పలువురు సోమవారం హాజరయ్యారు. పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సంస్థాగతంగా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న సమావేశాలకు హాజరైనట్లు తెలిపిన సన్నారెడ్డి బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని బలపరచి,ప్రజలతో నిరంతరం అనుసంధానంగా ఉండేలా ప్రణాళికాబద్దంగా పనిచేయనున్నట్లు తెలిపారు. చిట్టమూరులో సంస్థాగతంగా బలమైన శక్తి ఉన్న పార్టీ తిరుగులేని మెజార్టీ సాధించేందుకు ప్రతి కార్యకర్త,నాయకుడు సైనికుల్లా సమన్వయంతో పనిచేయాలన్న అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా నిర్మాణాత్మకంగా పని చేయనున్నట్లు తెలిపారు. వైయస్ జగన్ నాయకత్వం, సంక్షేమ పాలనను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కూడా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డిని మండల నాయకులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు బద్దిగ వెంకట రమణయ్య,వైఎస్సార్సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామిరెడ్డి కస్తూరి రెడ్డి,గూడూరు నియోజకవర్గ యువత అధ్యక్షులు మాచిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు,సర్పంచులు,సోషల్ మీడియా కన్వీనర్ లోకేష్ రెడ్డి,మండల ప్రచార కమిటీ చైర్మన్ యల్లా చెంచు పుట్టబాబు, కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఆశ శ్రీనివాసులు,ఆశ మధు,పేట రాజేష్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఎస్సై చందన ప్రియ అవగాహన

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద చల్లారకుంట పంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు రవికుమార్ అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి బైరెడ్డిపల్లి మండల యస్ ఐ కే బి చందన ప్రియ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇంటి నుండి పాఠశాలకు వచ్చే దారిలో గుర్తుతెలియని ఆగతాయిలు గాని గుర్తున్న వారు కానీ దురుసు ప్రవర్తనగా మాట్లాడిన దౌర్జన్యానికి పాల్పడిన వెంటనే మాకు గాని మరియూ మా సిబ్బందికి గాని తెలియజేయాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు అదే పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థి కుమ్మరకుంట గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2025-26 సం. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మొదటి స్థానం సంపాదించిన వారికి 5016 రూపాయలు అదేవిధంగా పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందిస్తానని అక్కడ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కుమ్మర గుంట సుబ్రమణ్యం ఓల్డ్ స్టూడెంట్ మరియు విద్యార్తులు తదితరులు హాజరయ్యారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకోవడమే వైకాపా ఎజెండా

- అందుకే వెకాపా నాయకులు అలజడులు సృష్టిస్తున్నారు
- సంస్కారం మరచిన వైకాపా నాయకులు
- రాయలసీమకు జగన్ చేసింది శూన్యం
- గత తెదేపా, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనే రాయలసీమకు నీరు
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైకాపా నాయకులు వరుసగా చేస్తున్న అరాచకాలు, అలజడులు చూస్తుంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకోవడమే అజెండాగా కనిపిస్తోందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంపై మంగళవారం బీవీ రెడ్డి కాలనీలోని గృహంలో విలేకరులతో మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాలకు రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన, 48 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని నోటికొచ్చినట్లు మాట్లాడడం వైకాపా నాయకుడు అంబటి రాంబాబు సంస్కారానికి నిదర్శనమని, ప్రజలు దీన్ని గమనిస్తున్నారన్నారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ పనికిమాలిన చర్యలతో రాష్ట్రంలో అలజడులు సృష్టించి.. పెట్టుబడుదారులను, పారిశ్రామికవేత్తలను భయపెట్టి రాష్ట్రం నుంచి వెళ్ళగొట్టడం లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి ఆలోచనలు ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడుస్తోందని, జాతీయ, ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన నారా చంద్రబాబునాయుడుని చులకనగా మాట్లాడడం తెదేపా శ్రేణులు, సానుభూతిపరులు, ప్రజలు తట్టుకోలేకపోతున్నారని రానున్న రోజుల్లో వైకాపా నాయకులకు మరింత గట్టిగా బుద్ధి చెప్తారన్నారు. గతంలో వైయస్ జగన్ రెడ్డి భార్య వైయస్ భారతి రెడ్డి పై సోషియల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేసి ఘనత కూటమి ప్రభుత్వానిదేనని.. తెలుగుదేశం పార్టీ ఎంతో క్రమశిక్షణతో పనిచేస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చిత్తూరులో మాపై, మా కార్యకర్తలపై దాడులు జరిగినా.. ఫలితాల తర్వాత ఎలాంటి ప్రతి దాడులు మేము చేయలేదని, ఇది



మా పార్టీ క్రమశిక్షణ, నిబద్ధతకు నిదర్శనం అన్నారు. రాజకీయ విమర్శలను రాజకీయంగానే ఉండాలని, వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా ఉండరాదని.. ఈ విషయాన్ని జగన్ రెడ్డి వాళ్ల పార్టీ నాయకులకు అవగాహన కల్పించాలన్నారు.

### రాయలసీమకు నీటి పై డ్రామాలు

అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు రాయలసీమలోని ప్రాజెక్టులను పట్టించుకోని జగన్ ఇప్పుడు దీక్ష పేరుతో డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేసిన ఇసుక దోపిడీ కారణంగానే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి ప్రాణ నష్టం జరిగిందని, ఐదు సంవత్సరాల్లో ఏ ఒక్క ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయలేదు, ప్రాజెక్టుల నిర్వహణలో గాలికి వదిలేసారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 19 నెలల్లోనే రూ.8వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసినట్లు చెప్పారు. చిత్తూరుకు అడివిపల్లి రిజర్వాయర్ నుంచి నీటి సరఫరా పనులు జోరుగా సాగుతుందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలోనూ.. చిత్తూరు, పూతలపట్టు, జీడి నెల్లూరు నియోజకవర్గాలకు నీటి సరఫరాపై కలెక్టర్ తో చర్చించారని చెప్పారు. కృష్ణా జలాలను కుప్పంకు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనని.. గతంలో వైయస్ జగన్ సినిమా సెట్టింగ్లను వేసి డ్రామాలు చేశారని విమర్శించారు. వైకాపా నాయకులు ఎన్ని డ్రామాలు వేసిన వారిని నమ్మే పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు లేరని.. ఇలానే దిగజారుడు రాజకీయాలు చేస్తే భవిష్యత్తులో ఆ 11 సీట్లు మిగలవన్నారు. సమావేశంలో మేయర్ ఎస్ అముద, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల నేతల కిడ్నాప్‌కు కారణమైన మోహన్ బాబు, మంచు విష్ణులను తక్షణం అరెస్టు చేయాలి

- కిడ్నాప్ చేసిన వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి
- తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్



తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్: శ్రీ విద్యానికేతన్ లో అనేక సమస్యలపై ఆందోళనలకు సిద్ధమైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ నాయకుడు వినోద్ లను శ్రీ విద్యానికేతన్కు చెందిన కొందరు జిల్లా కలెక్టరేట్ వద్దే దౌర్జన్యం గా కిడ్నాప్ చేసి తమ వాహనాల్లో తీసుకువెళ్లడాన్ని కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు తీవ్రంగా ఖండించారు. సినిమా తరహాలో నిజజీవితంలో కూడా చట్టవ్యతిరేకమైన పనులు చేసి తప్పించుకోవచ్చని శ్రీ విద్యానికేతన్ వ్యవస్థాపకుడు మోహన్ బాబు, ఆయన కుమారుడు మంచు విష్ణు భావించినట్లు ఉందన్నారు. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి తమ పబ్బం గడుపుకోవాలని చూడటం హేయమైన చర్య అన్నారు. తక్షణం దీనిపై పోలీసులు విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, ఇందులో శ్రీ విద్యానికేతన్ వ్యవస్థాపకుడు మోహన్ బాబు, విష్ణు ల ప్రమేయం ఉందనే ఆరోపనణలపై లోతైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేనిజమైతే ఆయనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలని, వెంటనే విద్యానికేతన్ లో విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి విచారణ జరిపించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్‌కు గురైన విద్యార్థి సంఘం నేతలను క్షేమంగా విడిపించేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.


## 12వ దివ్యాంగుల దివ్య దర్శన యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గంగవరం మేజర్‌న్యూస్:** దివ్యాంగుల దివ్యదర్శన తిరుమల తిరుపతి యాత్రను ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు సహకారంతో శ్రీ అష్టోత్తర శత చుక్కల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగవరం మండలంలోని నడింపల్లి గ్రామం వద్దనున్న రిమ్మర్స్ బుద్ధిమాంద్యం పాఠశాల విద్యార్థుల దివ్యదర్శయాత్రను ఆయన ప్రారంభించారు. ఇప్పటిదాకా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోలేని దివ్యాంగ భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తూ ఈ సంస్థ కృషి చేయడం చాలా అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ డాక్టర్ వేణుతో పాటు రిమ్మర్స్ పాఠశాల నిర్వాహకులు, టీడీపీ నాయకులు గిరిధర్ గోపాల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## విబి జి రామ్ జి కార్మికుల వేతనాలపై స్పష్టత ఇవ్వాలి - ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ (విబి జి రామ్ జి) పథకం కింద గ్రామీణ కార్మికులకు అందించే వేతనాలు, పథక అమలుకు సంబంధించిన పలు అంశాలపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంటులో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ సమాధానం ఇచ్చారు. విబి జి రామ్ జి చట్టం 2025లోని సెక్షన్ 10 ప్రకారం, ఈ పథకానికి సంబంధించిన వేతన రేట్లను కేంద్ర ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ ద్వారా ప్రకటించే అధికారం కలిగి ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విధంగా ప్రకటించే వేతనాలు సంబంధిత రాష్ట్రాలు, జిల్లాల్లో అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) ఇస్తున్న వేతనాల కంటే తక్కువగా ఉండకూడదని చట్టంలోనే స్పష్టంగా పేర్కొనబడిందన్నారు. అలాగే, విబి జి రామ్ జి పథకం కింద ప్రత్యేకంగా వేతనాలు నోటిఫై చేసే వరకు ప్రస్తుతం




అమలులో ఉన్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వేతనాలే వర్తిస్తాయని తెలిపారు. గ్రామీణ కార్మికులకు వేతనాల చెల్లింపులో ఎలాంటి ఆలస్యం జరగకుండా, వారానికి ఒకసారి లేదా ఎట్టి పరిస్థితుల్లోనూ 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించాలనే నిబంధనను చట్టం కల్పించిందన్నారు. మస్టర్ రోల్ పూర్తయిన తేదీ నుంచి 15 రోజుల్లో వేతనాలు చెల్లించకపోతే, ఆలస్యానికి పరిహారం పొందే హక్కు కార్మికులకు ఉంటుందని కూడా చట్టంలో స్పష్టంగా పొందుపరచినట్లు మంత్రి వివరించారు. ఈ విధంగా విబి జి రామ్ జి పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు వేతన భద్రత, పారదర్శకత, సమయపాలన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన ఏర్పాట్లు చేసిందని ఆయన వెల్లడించారు.

## సూర్య వార్తకు స్పందన

## సమాచార హక్కు చట్టం బోర్డులో ప్రజా సమాచార అధికారిగా యం.లోకేశ్వరిగా మార్పు

**ఐరాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ అధికార్లు పర్యవేక్షణ కరువైనందున ఐరాల మండల కేంద్రంలో ఉన్న మండల తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం 2005 సమాచార బోర్డునందు గతంలో తహశీల్దార్ గా విధులు నిర్వహించిన పి.సుశీల ను మర్చక పోవడం చేత నేటి దినపత్రిక సూర్య జాతీయ తెలుగు దినపత్రికలో ఐరాల తహశీల్దార్ సుశీల కాదండి- లోకేశ్వరి అనే శీర్షిక 2025 డిసెంబరు 25 వతేది గురువారం వెలువడింది. సూర్య దినపత్రికలో వెలువడిన వార్త ను ఐరాల మండల తహశీల్దార్ యం లోకేశ్వరి స్పినందించారు. ప్రజా సమాచార హక్కు చట్టం 2005 బోర్డు నందు ప్రజా సమాచార అధికారి సుశీల పేరు మార్చి



ఆస్థానంలో ప్రస్తుతం ఉన్న తహశీల్దార్ ప్రజాసమాచార అధికారిణిగా యం.లోకేశ్వరి పేరు రాయించారు. అలాగే గతంలో సహాయ ప్రజా సమాచార అధికారిగా ఉన్న ఎస్.కె అమీద్ భాషా పేరును మార్చి ఆస్థానంలో ప్రస్తుతం ఉన్న ఉప తహశీల్దార్ ఈ. ఢిల్లీఫ్ కుమార్ ను సహాయ ప్రజా సమాచార అధికారిగా మర్చడం జిగింది. దీంతో ఐరాల మండల తహిశీల్దార్ కార్యాలయంలో ఉన్న సమాచార హక్కు చట్టం బోర్డు ను ప్రజలు చూసి. తహశీల్దార్ ప్రజా సమాచార అధికారిణి గా యం.లోకేశ్వరి, ఉప తహశీల్దార్ సహాయ ప్రజా సమాచార అధికారి గా ఈ ఢిల్లీఫ్ కుమార్ అని సులభంగా తెలుకోవ డానికి అవకాశం ఉందని ఐరాల మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

## మంగళగిరిలో టీడీపీ శిక్షణ తరగతుల్లో శిక్షణ పాల్గొన్న పార్టీ అధ్యక్షులు

**ఓజిలి ,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఓజిలి మండల నూతన అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ హాజరయ్యారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లతో కలిసి సూళ్లూరుపేట నియోజకవర్గంలో మండలాల ఎంపిక చేసిన నూతన మండల అధ్యక్షులకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**-మండల అభివృద్ధిపై దృష్టి:** శిక్షణా తరగతుల అనంతరం ఓజిలి మండలం నూతన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూపార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఓజిలి మండలంలో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలపై పోరాడతానని ఆయన పేర్కొన్నారు. మంగళగిరిలో జరిగిన ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను మండలంలోని ప్రతి కార్యకర్తకు చేరవేసి, పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తామన్నారు.నూతనంగా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన వెంకటసుబ్బయ్య యాదవ్‌కు పలువురు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి చురుగ్గా పనిచేయాలని సూచించారు. పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పార్టీ శిక్షణలో పాల్గొనడం పట్ల ఓజిలి మండల టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.




# పి-4లో శ్రీమారుతి హాస్పిటల్

- కలిసికట్టుగా పేదరికాన్నీ నిర్మూలిద్దాం

- మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మారుతి కృష్ణ

తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:
పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పీ-4 కార్యక్రమంలో శ్రీ మారుతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మారుతి కృష్ణ ఆధ్వర్యంలో మేము సైతం అంటూ ముందడుగు వేసింది. ఈ మేరకు ఆయన కలిసికట్టుగా పేదరికం నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీ మారుతి హాస్పిటల్, తిరుపతి ఐఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం రోడ్డు లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యు.పి.హెచ్.సి) నందు గల 217 బంగారు కుటుంబాలకు ఉచితంగా పి-4 మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉచితంగా అందించడమే కాక దాదాపు రూ.2,600 విలువచేసే వైద్య పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించారు. అదేవిధంగా వైద్యుని సలహా మేరకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మారుతీ కృష్ణ మాట్లాడుతూ వికసిత్ భారత్ ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర 2047లో భాగంగా తిరుపతి నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య ఆదేశాల మేరకు పి -4 పేదరిక నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) వారు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 2116 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్ పీ - 4 అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం చేసి జనాభాలోని అత్యంత సంపన్నులైన 10 శాతం మంది, పేద కుటుంబాల్లో అట్టడుగున ఉన్న 20 శాతం మందికి నేరుగా సాయం చేయడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించొచ్చు అనే మంచి ఉద్దేశాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అందులో భాగంగానే తమ వంతు సాయంగా నేడు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలోనూ, సేవా కార్యక్రమాలు నిర్వహించడంలోనూ శ్రీ మారుతీ హాస్పిటల్ ఎప్పుడు ముందుంటుందని డాక్టర్ మారుతి కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి హాస్పిటల్ ప్రముఖ అడ్వాన్స్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ నరసింహ, కార్డియాలజీ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ మెడిసిన్ డాక్టర్ హనీషా, తిరుపతి ఐఎంఏ అధ్యక్షులు ఏఆర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్యాంబాబు,డాక్టర్ ఆర్‌ఆర్ రెడ్డి, యు పి హెచ్ సి వైద్యులు క్రాంతి కుమార్, కన్సల్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ టీం సభ్యులు, శ్రీమారుతి హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్స్ కు 149 మంది గైర్హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ మూడవ రోజు పరీక్షకు 149మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్‌ఐఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 90 పరీక్షా కేంద్రాలలో జరిగిన ప్రాక్టికల్స్ కు 4589 మంది గాను 4506మంది విద్యార్థులు, మధ్యాహ్నం 90 కేంద్రాలలో జరిగిన పరీక్షకు 4135మందికి గాను 4069 మంది హాజరయ్యారని తెలియజేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు.

# సీమకు అన్యాయం చేసింది జగన్ కాదా..? : ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

- కృష్ణా జలాలు కుప్పానికి వచ్చాయి..దీని పై సవాల్ కు సిద్ధం
- నిస్సిగ్గుతో వ్యవహరిస్తున్న వైఎస్ఆర్సి నేతలు
- సీమ జిల్లాల జల ప్రదాత సీఎం చంద్రబాబే
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రిగా పనిచేసి రాయలసీమకు అన్యాయం చేసిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుందని ప్రభుత్వం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.మంగళవారం గుడుపల్లి మండల పరిధిలోని పాపానూరు వద్ద ఉన్న హంద్రీనీవా కాలువ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజులు మాట్లాడారు. రాయలసీమకు వై.ఎస్ జగన్ ద్రోహం చేస్తే సీమ జిల్లాలకు సీఎం చంద్రబాబు నాయుడు నీళ్లు ఇచ్చారని పేర్కొన్నారు. చివరకు పులివెందుల నియోజకవర్గానికి సైతం నీళ్లు ఇచ్చిన ఘనత సీ.ఎం చంద్రబాబుకి దక్కుతుందన్నారు.అయితే రాయలసీమకు ఏదో అన్యాయం జరిగిపోతుందని వైఎస్ఆర్సి నేతలు గగ్గోలు పెట్టడం నిరసనలు చేపట్టడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు పేర్కొన్నారు.1200 అడుగుల ఎత్తులో ఉన్న కుప్పానికి 3780 కోట్ల రూపాయలు ఖర్చు చేసి శ్రీశైలం నుంచి కుప్పానికి కృష్ణా జలాలు సీ.ఎం చంద్రబాబు తీసుకొచ్చారన్నారు.దీంతో కుప్పం ప్రాంత రైతులే కాక అనంతపురం, అన్నమయ్య , చిత్తూరు జిల్లాల రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. అదే వై.ఎస్ జగన్ కుప్పానికి కృష్ణ నీళ్లు తెచ్చామని ఎన్నికలకు ముందు చేసిన స్టంట్ రాష్ట్ర ప్రజలు గమనించారన్నారు.జగన్ హెలికాప్టర్ ఆకాశంలో ఎగిరేలోపే...కుప్పానికి తెచ్చామన్న కృష్ణ నీళ్లు ఆవిరి అయిపోయాయని ఆయన దుయ్యబట్టారు. కృష్ణా జలాలు కుప్పానికి వచ్చాయి..దీని పై సవాల్ కు సిద్ధం అన్నారు.ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి రావడంలో స్థానిక ప్రజల జీవన ప్రమాణాలతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు.భూములు రెట్లు ఒక్కటికే 10 రెట్లు పెరిగిందన్నారు.నియోజకవర్గంలో పూర్వీకులు దాదాపు 150 చెరువులకు ఒక్క చెరువుకు మరొక్క చెరువుకు లింక్ ఉందని దాని ద్వారా అన్ని చెరువులు నిండి కుప్పం నియోజకవర్గం అంతా సస్యశ్యామలం అయిందన్నారు.అలాగే నేడు పోతిరెడ్డిపాడు రిజర్వాయర్ వద్ద వైసిపి అధినేత రాయలసీమకు అన్యాయం జరుగుతోందంటూ నిరసన వ్యక్తం చేస్తామనడాన్ని తప్పు పట్టారు. 2019-24 మధ్య ఐదేళ్లపాటు పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి రాయలసీమలో నీటి ప్రాజెక్టులకు కేవలం రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారని, అదే 2014-19 మధ్య కాలంలో బాబు ముఖ్యమంత్రిగా 12 వేల కోట్ల రూపాయలను రాయలసీమ నీటి ప్రాజెక్టులకు ఖర్చు చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలో వైసిపి హయాంలో హంద్రీనీవా పూర్తి చేసినట్టు తప్పుడు ప్రచారాలు చేశారని ఆరోపిస్తూ, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణమ్మను కుప్పం తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజు,మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కార్పొరేషన్ డైరెక్టర్ హేమంబర్ గౌడు, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, కడ అడ్వైజర్ వెంకటేష్, రెస్కో డైరెక్టర్ అమీర్, పిబి వాడ చలపతి, రామచంద్ర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 8వ తేదీ నుంచి కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

- 8న పెద్ద పెద్ద శేష వాహనం, 12 రాత్రి గరుడ వాహనం
- 15న రథోత్సవం, 16న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాల ముగింపు



చంద్రగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేది వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాయి. 8వ తేది రాత్రి అంకురార్పణతో కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి అదే రోజు రాత్రి పెద్ద శేష వాహనం, 12వ తేదీన వైభవంగా నిర్వహించనున్నారు. అలాగే 15వ తేదీన స్వామి వార రథోత్సవం, 16వ తేదీన ధ్వజారోహణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగిస్తాయి.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :** ఈనెల 8వ తేదీ ఉదయం ధ్వజ రోహణం కుంభ లగ్నం నందు ఉదయం ఎనిమిది గంటల 15 నిమిషాలు 8 గంటల 35 నిమిషాల మధ్య ప్రారంభమవుతాయి. విశేషంగా పూజలు నిర్వహిస్తారు. అనేక వైదిక కార్యక్రమాలను జరుపుతారు. అదే రోజు రాత్రి కళ్యాణ వెంకటేశ్వర స్వామి పెద్ద శేష వాహనంపై కొలువై భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. 9వ తేదీ ఉదయం చిన్న శేషహనం రాత్రి హంస వాహనంపై శ్రీమన్నారాయణుడు కొలువుదిరి భక్తులను అనుగ్రహిస్తారు. పదో తేదీ ఉదయం సింహ వాహనంపై, రాత్రి ముత్యపు పందిరి వాహనంపై కొలువై భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. 11వ తేదీ ఉదయం కల్ప వృక్షము వాహనంపై, రాత్రి సర్వభూపాల వాహనంపై కొలువై భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. 12వ తేదీ ఉదయం పుష్పపల్లికి వాహనంపై శ్రీనివాసుడు కొలువై భక్తులకు దర్శనం కల్పిస్తారు. అదే రోజు రాత్రి అత్యంత ప్రీతికరమైన గరుడ వాహనంపై కొలువై భక్తులకు అనుగ్రహించి భక్తుల కోరికలను కొంగుబంగారం చేస్తారు. 13వ తేదీ ఉదయం కళ్యాణి వెంకటేశ్వర స్వామి హనుమంత వాహనంపై కొలువై ఊరేగుతారు. మధ్యాహ్నం కళ్యాణి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వసంతోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకి స్వామి వారు ఉభయ దేవరలతో కలిసి స్వర్ణ రథం పై కొలువై భక్తులను ఆశీర్వదిస్తారు. అదే రేపు రాత్రి స్వామి వారు గజవాహనముపై కొలువు అవుతారు. 14వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనంపై రాత్రి చంద్రప్రభ వాహనంపై కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఊరేగుతారు. 15వ తేదీ ఉదయం అత్యంత వైభవంగా రథోత్సవాన్ని నిర్వహిస్తారు. రాత్రి అశ్వ వాహనంపై స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తారు. 16వ తేదీ ఉదయం 9 గంటల55నిమిషాల నుంచి 10 గంటల 15 నిమిషాల వరకు వైభవంగా చక్రస్నానాన్ని నిర్వహిస్తారు. రాత్రి ఆరు గంటల ఏడు గంటల మధ్యన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమం ధ్వజ అవరోహణం వేదమంత్రాలతో నిర్వహించి బ్రహ్మోత్సవాలు ముగిస్తారు.

# సంక్షేమ వసతి గృహాలలో "నెట్-జీరో ప్రాంగణం"గా రూపాంతరం చేసే ప్రణాళికలు సిద్ధం: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: జిల్లా లోని 113 సంక్షేమ వసతి గృహాలలో నెట్-జీరో ప్రాంగణం"గా రూపాంతరం చేసే కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులు ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సంక్షేమ వసతి గృహాలలో నెట్ జీరో విధానం అమలపై సాంఘిక, గిరిజన, బీసీ, మైనారిటీ, సర్వ శిక్ష అభియాన్, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ, పి ఆర్ ఎస్సీ ఈ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ వసతి గృహాలలో కచ్చితంగా ఆర్వో ప్లాంట్, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్ సౌకర్యం, వసతి గృహాల పైన సోలార్ లైటింగ్ కిచెన్ గార్డు,ఉండే విధంగా చర్యలు చేపట్టడానికి , ఈనెల ఆరో తేదీన వసతి గృహాలలో ఏమేమి ఉన్నాయో, ఏమి లేవు పై అంశాలను దృష్టిలో పెట్టుకొని నివేదికలు అందజేసినచో నిధులు మంజూరు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం కింద, వసతి గృహాలలో పర్యావరణ పరిరక్షణ, పునరుత్పత్తి మరియు శక్తి సామర్థ్యాన్ని పెంపొందించే విధానాలు అమలులో ఉన్నాయి.వంటగది వ్యర్థాలు, మిగిలిన ఆహారమును కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా మార్చు,వర్షపు నీరు శోషణ పిట్లు వసతి గృహంలో రూఫ్టాప్‌తో కనెక్ట్ చేయడం.గ్రే వాటర్ మేనేజ్మెంట్: స్నాన, బట్టలు ఉతికే నీరు సేకరించి శోషణా పిట్లలోకి పంపడం.జీరో వాటర్ స్టాగ్నేషన్: వసతి గృహ ప్రాంగణంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా నిరంతర నిర్వహణ చేపట్టడం. పర్యావరణ అనుకూల తాగునీరు ఐఐటీ తిరుపతి ఏర్పాటు చేసిన క్యాపాసిటివ్ డియోనైజేషన్ టెక్నాలజీ ఆధారిత త్రాగు నిరు ప్యూరిఫైయర్ ద్వారా సౌర శక్తి పరిరక్షణ. ఎల్ ఈ డి లైట్లు విద్యుత్ ఉత్పాదకత మొత్తం హాస్టల్లో ఎల్‌ఈడి బల్బులు అమరిక, విద్యార్థులు స్విచ్ ఆఫ్ డ్రిల్స్ ద్వారా విద్యుత్ ఆదా శిక్షణ పొందుతున్నారు.సౌర రూఫ్ టాప్ పవర్ సిస్టమ్స్: మొత్తం 12 కిలోవాట్ సామర్థ్యం (ప్రతీ హాస్టల్కు 6 కిలోవాట్) జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలలో మరుగుదొడ్లు డోర్ల నిర్మాణం పనులకు ఒక్కొక్క సంక్షేమ వసతి గృహానికి యాభై వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు, సంక్షేమ వసతి గృహాలలో ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో ఉన్నాయో క్షేత్రస్థాయిలో సంక్షేమ వసతు గృహాలపై దృష్టి పెట్టినివేదికలు సిద్ధం చేసిన వెంటనే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ కుమార్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, డిపిఓ సుధాకర్ రావు, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ ప్రసన్న కుమార్, ఈ ఈ పి ఆర్ నవీన్, సర్వ శిక్ష అభియాన్ పి ఓ వెంకటరమణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబియు గుర్తింపును రద్దు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేసిన ఘటనకు బాధ్యులైన మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఎ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి మోహన్ బాబుతో పాటు ఆయన కుమారుడు మంచు విష్ణు చిత్రపటాలను దగ్ధం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వర్సిటీలను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ ప్రశ్నించిన వారిపై దాడి చేసి కిడ్నాప్లు చేస్తున్న రౌడీలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని విమర్శించారు. వెంటనే యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్ అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, యూనివర్సిటీ అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి నరసన్నతో పాటు నాయకులు మహేష్ బాబు, నరేంద్ర, వాసు పాల్గొన్నారు.



## సాఫ్ట్ స్కిల్స్ పై విద్యార్థులకు శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ గ్రంథాలయ, సమాచార శాస్త్ర విభాగం, 7ప్రొటెక్ డిజిటల్ ఐటీ సొల్యూషన్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గత మూడు రోజుల పాటు ఎన్హాన్సింగ్ ఎంప్లాయిబిలిటీ త్రూ సాఫ్ట్ స్కిల్స్ అనే అంశంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. వర్సిటీలో జరిగిన ఈ ప్రోగ్రామ్ ముఖ్యఅతిథులుగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధారాణి హాజరై ఉపాధి, ఉద్యోగావకాశాలను మెరుగుపరిచేందుకు సాఫ్ట్ స్కిల్స్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి భాస్కర్రెడ్డి, ప్లేస్మెంట్ ఇంచార్జి డాక్టర్ ప్రశాంత కుమారి, 7ప్రొటెక్ డిజిటల్ ఐటి సొల్యూషన్స్ హరీష్ బాబు పాల్గొన్నారు.



## క్లూస్ టీం, సహాయంతో చోరీ కేసు దర్యాప్తు



**రేణిగుంట మేజర్‌న్యూస్:** ఇంట్లో దొంగతనానికి సంబంధించి క్లూస్ టీం, సీసీ కెమెరాల సహాయంతో దర్యాప్తు వేగవంతం చేపడుతున్న రేణిగుంట పోలీసులు. ఇంట్లో బంగారు ఆభరణాల దొంగతనం చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రేణిగుంట పోలీసులు, కేసును త్వరగా ఛేదించేందుకు క్లూస్ టీం సహాయంతో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను సేకరించి పరిశీలిస్తున్నారు.

## సినీ నటుడు కళ్యాణ్ రామ్ టీడీపీ నేతల స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు సినీ నటుడు నందమూరి కళ్యాణ్ రామ్ మంగళవారం విచ్చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మీడియా అధికార ప్రతినిధి నాగమల్లి దుర్గాప్రసాద్, బాలాజీ రెడ్డి, ఖాదర్ ఆధ్వర్యంలో కళ్యాణ్ రామ్ కీ స్వామి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వాయులింగేశ్వరుని తీర్థప్రసాదాలను అందజేయగా, వేద పండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞాపికను ఆలయ నిర్వాహకులు కళ్యాణ్ రామ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు భారీగా పాల్గొన్నారు.





## కోతులు బెడద నుండి ప్రజలకు విముక్తి

**రేణిగుంట మేజర్ న్యూస్:** రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలో ఓల్డ్ చెక్ పోస్ట్ సమీపంలో బాలాజీ కాలనీలో గత కొద్ది రోజులుగా కోతులు బెడద ఎక్కువగా ఉందని పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేయడంతో స్పందించిన రేణిగుంట పంచాయతీ కార్యదర్శి ఎంజీ రమేష్ సిబ్బంది సహాయంతో కోతులను పట్టి అడవి ప్రాంతంలో తరలించారు.

## పంచాయతీ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

**రేణిగుంట మేజర్‌న్యూస్ :** రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ స్థలాలు శ్రీకాళహస్తి రోడ్డు, పోస్ట్ ఆఫీస్ వీధిలలో ఉన్న ప్రాంతాల్లో కబ్జాలకు గురి కాకుండా పంచాయతీ కార్యదర్శి ఎంజీ రమేష్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పంచాయతీలో పలు పంచాయతీ స్థలాలు కబ్జాలకు గురికావడంతో వాటి నరికట్టేందుకు ఉన్నత అధికారులు ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని అని తెలిపారు.



# దర్జాగా చెరువు ఆక్రమణ... వరి పంట సాగు

**– ఆక్రమణ తొలగించాలని తహసీల్దార్‌కు గ్రామస్థులు వేడుకోలు**

**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** దర్జాగా చెరువు ఆక్రమించి వరి పంటను సాగు చేసిన సంఘటన యర్రావారి పాలెం మండలం, చింతకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని పసుపులేటివారి పల్లి లో చోటు చేసుకుంది. దీంతో గ్రామస్థులు మండల తహసీల్దార్ వాసుదేవ కుమార్ కు అర్జీ ఇచ్చి ఆక్రమణ తొలగించాలని వేడుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... పసుపులేటివారి పల్లి గ్రామానికి సమీపంలో ఉన్న అయ్యగారి చెరువు కింద సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, ఆ చెరువు నుంచి వచ్చే నీటిపై ఆధారపడి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఏళ్ల తరబడి వరి పంటను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. అయితే అదే గ్రామానికి చెందిన రామకృష్ణ, అతని కుమారుడు పి. వెంకటేష్ దౌర్జన్యంగా చెరువు కింద ఉన్న భూమిలో 2 ఎకరాలు ఆక్రమించి వరి పంట సాగు చేస్తున్నారని తెలిపారు. అయితే ప్రభుత్వ చెరువు భూమిని ఎలా ఆక్రమిస్తారని ప్రశ్నించగా, తమకు పట్టా ఇచ్చారని చెప్పి గ్రామస్థులను బెదిరిస్తున్నారని వారు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆక్రమణల కారణంగా చెరువుపై ఆధారపడి పంటలు సాగు చేసుకునే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన



వ్యక్తం చేశారు. చెరువు ఆక్రమణకు గురైతే సాగునీరు అందక తమ వరి పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని, తద్వారా తమ కుటుంబాల జీవనాధారం దెబ్బతింటుందని గ్రామస్థులు విన్నవించారు. అయ్యగారి చెరువు కింద ఉన్న ప్రభుత్వ భూమిపై జరిగిన అక్రమ ఆక్రమణలను తక్షణమే తొలగించి, చెరువును రక్షించాలని, రైతులకు న్యాయం చేయాలని గ్రామస్థులు తహసీల్దార్‌ను కోరారు. దీంతో స్పందించిన తహసీల్దార్ వీఆర్వో మస్తాన్ కు విచారణకు ఆదేశించారు.

## రేపటి నుండి ఆర్సీపురంలో ఎమ్మెల్యే పులివర్తి నాని "పల్లె బాట కార్యక్రమం"

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ప్రజాసేవ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మన ప్రియతమ శాసనసభ్యులు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని)అన్ని శాఖల అధికారులతో కలిసి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో 4/2/2026 నుండి 12/2/2026 వ తేదీ వరకు "పల్లెబాట కార్యక్రమం" చేపడుతున్నారు. రేపు అనగా బుధవారం ఉదయం 9:00 గంటలకు రావిళ్ళవారిపల్లె




పంచాయతీలో, మధ్యాహ్నం 12: 00 గంటలకు కమ్మపల్లి పంచాయతీలో సాయంత్రం 3:00 గంటలకు గణేశ్వర పురం పంచాయతీలో పర్యటించి ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో మమేకమై... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి,, "ఇది మంచి ప్రభుత్వం"పై విత్రుత ప్రచారం చేయనున్నారు. ప్రతినిధులందరూ తప్పక హాజరై "పల్లె బాట కార్యక్రమం "విజయవంతం చేయాలని నాయకులను ప్రతి ఒక్కరిని కోరారు.

## పిజిఆర్‌ఎస్ ఫిర్యాదులు సర్వత్రా పరిష్కారం

**ఐరాల, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో భాగంగా ఐరాల మండల ప్రజలకు అందుబాటులో ఉండి (పి జి ఆర్ ఎస్) ఫిర్యాదు లును పరిశీలించి సర్వత్రా పరిష్కారం చేస్తున్నామని ఐరాల మండల తహశీల్దార్ యం.లోకేశ్వరి వెల్లడించారు. జనవరి 29 వతేది జాతీయ తెలుగు దినపత్రిక సూర్య నందు ఐరాలలో అందుబాటులో లేని అధికార్లుళీ అనే శీర్షిక వెలువడిన సంగతి విదితమే. ఈశీర్షికను ఐరాల మండల తహశీల్దార్ యం.లోకేశ్వరి స్పందించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్ ఎస్ కు)కార్యక్రమంలో వచ్చిన అర్జీలు ను ద్వారా వచ్చిన సమస్యలు పై సమగ్రమైన విచారణ నిర్వహించి సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో వచ్చిన వివిధ రకాల ఫిర్యాదులును స్వీకరించి ఫిర్యాదులు స్థితిని బట్టి ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామని తాహశీల్ధార్ అన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో జరిగే సమావేశాలుకు, పి. జి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కారానికి గ్రామాలకు సమస్యలు పరిష్కారం కోసం వెళ్లిన రోజులుమినహా, మిగిలిన రోజులంతా ధులకు హాజరై ఉదయం నుంచి సాయంత్రం 7 గంటల వరకు తనవంతు సేవలు అందిస్తున్నమన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక. (పి.జి.ఆర్ ఎస్) లో ఐరాల మండల ప్రజలు రెవెన్యూ శాఖ కు సంభందించిన సమస్యల పై ఐరాల మండల ప్రజలు జిల్లా కలెక్టర్ వారికి సమర్పించిన అర్జీలను లో కోర్టు లో ఉన్న రెవెన్యూ సమస్యలు మినహా మిగిలిన అర్జీలను వారం రోజులు లోపు సమస్యలుపరిష్కారం చేసి నివేదికలను జిల్లా కలెక్టర్ వారి (పి జి ఆర్ ఎస్) కార్యాలయానికి సమర్పిస్తున్నట్లు తహశీల్ధార్ యం.లోకేశ్వరి తెలిపారు. ప్రభుత్వం ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో భాగంగా ఐరాల మండల రెవెన్యూశాఖ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు స్వయంగా హాజరై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను స్వకరించి పరిష్కారం చేస్తున్నట్లు తాహిశీల్ధార్ తెలిపారు.





## నిరంతరాయ విద్యుత్ సరఫరాయే ధ్యేయం

**–"కరెంటోళ్ళ జనబాట'లో సిఎండి శివశంకర్ లోతేటి**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలనే ధ్యేయంతో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించా లని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు.విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా కొనసాగుతున్న 'కరెంటోళ్ళ జనబాట' కార్యక్రమంలో భాగంగా సిఎండి శివశంకర్ లోతేటి మంగళవారం తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ చంద్రశేఖర రావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవాశీర్వాదంలతో కలిసి తిరుపతి జిల్లా,నారాయణవనం సమీపంలోని బ్రాహ్మణ తాంగేళి గ్రామంలో పర్యటించారు.ఆ గ్రామంలో విద్యుత్తు లైన్లను పరిశీలించి, విద్యుత్ సరఫరా తీరుపై వినియోగదారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూఫ్ టాప్ సోలార్,స్మార్ట్ మీటర్ల ఉపయోగాలను వినియోగదారులకు వివరించారు. అనంతరం అదే గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు.వారి అభిప్రాయాలను తెలుసుకొని, సలహాలు, సూచనలను అందజేశారు.అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యుత్ సరఫరా తీరును తెలుసుకున్నారు. ఆ తర్వాత నారాయణవనం 33/11కెవి సబ్–స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఎండి అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే స్మార్ట్ మీటర్ల అంశంపై వినియోగదారుల్లో ఉన్న అపోహాలను తొలగించేందుకు కృషి చేయాలన్నారు.వినియోగదారులకు 24/7 నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడం,లో–వోల్టేజ్ సమస్యను అధిగమించడం తదితర సమస్యల సత్వర పరిష్కారం కోసమే ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో ప్రతి మంగళ,శుక్రవారాల్లో అధికారులు తమ సిబ్బందితో నిర్దేశిత గ్రామాల్లో పర్యటిస్తూ,ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతోందని వివరించారు.అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిప్రసాద్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయప్రకాష్ బాబు,

## హోలీ క్రాస్ స్కూల్లో ఉచిత మెడికల్ క్యాంప్



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో ఉన్న హోలీ క్రాస్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో స్కూల్ ఫాదర్ జాన్ పేతర్ ఆధ్వర్యంలో మంగళవారం చిన్న పిల్లల డాక్టర్ రవికాంత్ పర్యవేక్షణలో 700 మంది విద్యార్థిని ' విద్యార్థులకు ఉచిత తంగా వైద్య పరిక్షలు నిర్వహించారు. పిల్లల్లో ఉన్న రోదనిరోధక శక్తి , నెమ్ము, ఆయాసం, ఉన్న పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు, వైద్య పరిక్షలను గూర్చి అవగాహన కల్పించారు, కొంతమంది విద్యార్థులకు బలానికి సంబందించి తీసుకోవలసిన ఆహార పదార్థాలు, గూర్చి పిల్లలకు తెలియ పరిచారు. అంతేకాకుండ మందులను కూడ అందజేశారు. ఈ కార్యక్రమంలో హోలీ క్రాస్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**కుప్పం,మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డికె పల్లి ఎస్సీ కాలనీలో కాపురం ఉంటున్న నిరుపేద కుటుంభానికి చెందిన వృద్ధురాలు భయమ్మ (95) సోమవారం మృతి చెందడంతో ఆమె అంత్యక్రియల నిర్వహణకు వారి కుటుంబ సభ్యులకు స్థానిక మాజీ సర్పంచ్ మణి పదివేల రూపాయలు ఆర్థిక సహాయంను అందజేశారు.ఆ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి, మానవతా దృక్పథంతో ఈ సహాయం చేయడం జరిగిందని మణి తెలిపారు.ఇంతకు ముందు కూడా అనేక సందర్భాలలో అనాధ శవాలయాలకు దహనిక్రియలు నిర్వహించి, సమాజంలో మానవత్వానికి ప్రతీకగా నిలిచిన డికె పల్లి మణి ఈ సందర్భంగా మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సమాజంలోని పేదలు, నిరాశ్రయులకు అవసర సమయంలో అండగా నిలవడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా మణి పేర్కొన్నారు.ఆయన చేసిన ఈ సేవ పట్ల స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేస్తూ, ఇలాంటి సేవలు మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విఆర్‌ఓ సంఘం అధ్యక్షుడిగా టి.ఎస్ మధు బాబు




**పెనుమూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం యొక్క మండల కమిటీ ఎన్నికలు 2026-2029 మంగళవారం నిర్వహించారు.సహాయ ఎన్నికల అధికారి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోజ్ ,ఎన్నికల అధికారి డిప్యూటీ తహసీల్దారు శివ కుమార్ సమక్షంలో జరిగిన కమిటీ ఎన్నికల్లో భాగంగా ఏకగ్రీవంగా పెనుమూరు మండల అధ్యక్షుడుగా టీ. ఎస్ మధు బాబు ఉపాధ్యక్షుడు ఎం. జయశ్యామ్, కార్యదర్శి కె .లోకేష్ యాదవ్,సంయుక్త కార్యదర్శి జి రేవతి,కోశాధికారి టి గుణ శేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఓ సంఘాల సమస్యలపై రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సమస్యలపై పోరాటం జరుగుతుందని, ప్రతి వీఆర్వో సమస్యలపై కలిసికట్టుగా పోరాడేందుకు తన వంతు సహాయ సహకరిస్తామని వారు అన్నారు . దీంతో ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ విఆర్ఓ నూతన కమిటీ సభ్యులను అభినందనలు తెలిపారు. అలాగే రెవెన్యూ శాఖ సంఘ సభ్యులు, వీఆర్వో సంఘ సభ్యులు, ఏకాగ్రే ఒకంగా ఎన్నికైన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించండి

- ప్రభుత్వ ఉద్యోగ సంఘం నేతలు పలువురు ఎమ్మెల్యేకు వినతి



**బిఎన్ కండ్రిగ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ప్రభుత్వ ఉద్యోగ సంఘం నేతలు పలువురు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు వినతి సమర్పించారు.మంగళవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పలువురు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను కలసి సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు అందాల్సిన బకాయిల చెల్లింపు కోసం రోడ్డు మ్యాప్ ను ప్రకటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ జిల్లా నేత కిరణ్ కుమార్,పురుషోత్తం రెడ్డి,ఏపీ రెవెన్యూ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలాజీ రెడ్డి,మహిళా సెక్రటరీ చిట్టెమ్మ, త్రివిక్రమ రావు,ఈశ్వరయ్య,బలరాం, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టత కోసం గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలి

- వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి.



**బి ఎన్ కండ్రిగ మేజర్ న్యూస్:** పార్టీ పటిష్టత కోసం ప్రతి పంచాయతీలోనూ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి కోరారు.వైఎస్ఆర్సిపి రాష్ట్ర హైకమాండ్ ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల ఏర్పాటుపై నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ 15 మందితో కూడిన గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే యువత,మహిళ, రైతు,విద్యార్థి,బిసి,ఎస్సీ, సోషల్ మీడియా తదితర 7 అనుబంధ విభాగాలను కూడా నియమించాలని ఆయన వివరించారు.ఒక్కో అనుబంధ విభాగానికి 9 మందిని నియమించుకోవాలన్నారు.ప్రమాదంలో కార్యకర్త మృతి చెందిన,సహజ మరణం చెందిన 5 లక్షల రూపాయలు బీమా మంజూరు అవుతుందన్నారు.కార్యకర్త చెల్లించాల్సిన బీమా ప్రీమియం కూడా పార్టీ చెల్లించి బీమా సదుపాయం కల్పిస్తుంది అన్నారు.ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు నిరంజన్ రెడ్డి,బుజ్జి రెడ్డి,గురుప్రసాద్,మస్తానమ్మ, ఆనంద రెడ్డి,రంజిత్, శరవణ,ఎంపీటీసీ బాలయ్య,సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ పై నీచమైన వ్యాఖ్యలు చేసినప్పుడు ఈ కాపు నేతలు ఏమయ్యారు?

-అంబటి,వైసిపి మైండ్ గేమ్స్ ను ప్రజలు నమ్మరు
-జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** 2019 లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి 2024 వరకు వైసిపి అధినేత నుంచి ముఖ్య నేతల వరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్,అలాగే ఆయన కుటుంబ సభ్యులను అత్యంత నీచంగా మాట్లాడినప్పుడు కాపు నేతగా చెప్పుకుంటున్న అంబటి రాంబాబుతో పాటు కాపు నేతలుగా చెప్పుకుంటున్న వారందరూ ఏమయ్యారని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్ ప్రశ్నించారు.మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాపు నేత ముసుగులో వైసిపి ఎజెండాను మోస్తున్న వ్యక్తి అంబటి రాంబాబు అని మండిపడ్డారు. కాపులు తాగుబోతులు,మాంసం తిని గుర్రుగా నిద్రపోతారని, రాజకీయాలకు పనికిరారని గతంలో అంబటి రాంబాబు విమర్శించిన సంగతి గుర్తులేదా అని నిలదీశారు.కల్తీ లడ్డు వివాదాన్ని,అంబటి రాంబాబు రాసలీలను పక్కదోవ పట్టించడానికే కుల రాజకీయాలను తెరమీదకు తీసుకొచ్చారని దుయ్యబట్టారు. కాపుల ఐదు శాతం రిజర్వేషన్లు రద్దు చేసి,కాపు కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కాపులను మోసం చేసిన చరిత్ర వైసీపీ ది కాదా అంటూ ధ్వజమెత్తారు. తిరుపతిలో భూమన కుటుంబం ఆడవాళ్లను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు.అంబటి రాంబాబు అలాగే వైసిపి నేతల మైండ్ గేమ్స్ ను నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు.తప్పు చేసిన వ్యక్తిని కులానికి ఆపాదించి వెనకేసుకురావడం ఒక్క అంబటి రాంబాబుకే చెల్లిందన్నారు.మాజీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఒక జోకర్ అని,కేవలం ఒక పేటీఎం బ్యాచ్ అన్నారు. ఆసుపత్రుల్లో పోలీస్ స్టేషన్ లో మేమే ఉంటామని ఆయన పగటి కలలు కంటున్నారు.ఇంకా మూడేళ్లకు పైగా కూటమి ప్రభుత్వమే ఉంటుందనే విషయం ఆయన గుర్తుపెట్టుకోవాలన్నారు."ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమంలో వందల కోట్లు దోచుకున్న సిద్ధార్థ రెడ్డి,ఆయన అత్త (ఆర్కే రోజా) జైలుకెళ్లడం తథ్యమన్నారు.

## రాజముద్రతో కొత్త పాసు పుస్తకాలు పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడంతో రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తుందని రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి పేర్కొన్నారు.కుప్పం మండల పరిధిలోని పైపాళ్యం పంచాయతీ, చిన్నబొగ్గుపల్లి గ్రామంలో పెద్దబొగ్గుపల్లి రెవిన్యూ పరిధిలోని రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని, రైతులు, ప్రజలు అంతా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భూములు రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం మండల తహసీల్దార్ చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, మాజీ ఎంపీపీ సాంబశివం, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, మండల యువత అధ్యక్షులు కనకరాజు, క్లస్టర్ ఇంచార్జి శ్రీనివాసులు,స్థానిక నాయకులు వెళ్ళప్ప, గోవిందస్వామి, మునిరత్నం, శివకుమార్,భరణి, బాలు, వెంకటాచలం, మాదేశ్, గిరి, విఆర్ఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ బాబు యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలి



**బి ఎన్ కండ్రిగ మేజర్ న్యూస్:** ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుల పై దారుణానికి పాల్పడ్డ మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని యువజన సంఘం నాయకుడు మురళి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలోని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులపై దౌర్జన్యం చేసి కిడ్నాప్ కుపాల్పడిన మోహన్ బాబు యూనివర్సిటీ గూండాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. తక్షణమే జిల్లా పోలీస్ యంత్రాంగం బాధ్యులైన సినీ నటుడు మోహన్ బాబు పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కిడ్నాప్ అయిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు ముర్తుజా ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే



**తిరుపతి, మేజర్ న్యూస్ :** రామచంద్ర పుష్కరిణి కట్ట పై నున్న కూరగాయల మార్కెట్, వ్యాపారుల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కె ఎస్ ముర్తుజాను మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ శాలువతో సత్కరించి అభినందించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను కె ఎస్ ముర్తుజా, కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు ఖాదరవల్లి, కోశాధికారి కృష్ణమూర్తి తో పాటు కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఆమె కూరగాయల మార్కెట్ అభివృద్ధి కోసం తన వంతు సాయం అందించేందుకు ఎప్పుడు ముందు ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్ కూడా ఉన్నారు.



## నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తాం

- పీసీఆర్ కూడలిలో పబ్లిక్ టాయిలెట్స్ ప్రారంభం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా చిత్తూరు పీసీఆర్ కూడలిలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్స్ ను మంగళవారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరాన్ని సుందరంగా ఉంచడంలో భాగంగా అవసరమైన ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేస్తున్నామని, వీటిని నగర ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కడబడితే అక్కడ మూత్ర విసర్జన చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్ వినియోగించుకొని నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు తోడ్పాటు అందించాలన్నారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ కోసం పే అండ్ యూస్ పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ర్యాంకు సాధిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్వో డా.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, సీఎంఎం గోపి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు వెటరన్స్ డే ఉత్సవాలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** మాజీ సైనికులకు వెటరన్స్ డే ఉత్సవాలు సంచాలకులు, సైనిక వెల్ఫేర్, విజయవాడ వారి ఆదేశాల మేరకు ఫీల్డ్ మార్షల్ జనరల్ కరియప్ప వారి సేవలకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం వెటరన్స్ డే వేడుకలు ప్రతి జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కె.వి రాఘవులు తెలిపారు. ఇందులో భాగంగా సోమవ్వరం చిత్తూరు ఎన్జీవో భవనం నందు ఉదయం 10.30 గంటలకి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ వివేక్ మోనిష్, లెఫ్టెనెంట్ కల్నల్ లోకనాథం, గ్రూప్ కమాండర్ కృష్ణ ఈ సి హెచ్ సమావేశానికి హాజరై త్రివిధ దళాలలో 70 సంవత్సరాలకు పైబడిన 62 మంది మాజీ సైనికులకు జిల్లా సైనిక సంక్షేమశాఖఅధికారి కె.వి. రాఘవులు ఉమ్మడి చిత్తూరు జిల్లా తరపున ఆహ్వానించి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా మాజీ సైనికుల అధ్యక్ష కార్యదర్శులు, తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సైనిక సంక్షేమ శాఖకార్యాలయ సిబ్బంది మాజీ సైనికులు పాల్గొన్నారు.



## వంద కోట్ల రూపాయలతో జిల్లాలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నాం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్**

వంద కోట్ల రూపాయలతో జిల్లా లో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో లోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లాలో జీఎస్టి అమలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం అజయ్ పథకం కింద గృహ నిర్మాణ శాఖలో జరుగుతున్న అన్ని పనులను వెబ్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసి, వాటికి సంబంధించిన జీఎస్టీ నమోదును పూర్తిస్థాయిలో, ఎలాంటి ఆలస్యం లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు.జీఎస్టీ చెల్లింపులకు సంబంధించి దరఖాస్తులు చేసినప్పటికీ ఆలస్యం జరుగుతుండటంతో చెల్లింపులు మరియు డేటాపై ప్రభావం పడుతోందని తెలిపారు. చిన్న మొత్తాల పనులకైనా శాఖల మధ్య సమన్వయం అవసరమని, అధికారులు పరస్పరం మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించాలని కోరారు.నకిలీ పన్ను చెల్లింపుదారులు గుర్తించాలని జీఎస్టీ అధికారులను ఆదేశించారు.కుప్పం నియోజకవర్గంలో సుమారు ?29 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వీటిలో ఎస్సీ, ఎస్టీ కాలనీలు, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, హాస్టళ్ల నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు ఉన్నాయని పేర్కొన్నారు.సి టీ శాఖ ద్వారా గుర్తించబడి, బకాయిలు ఉన్న పన్ను చెల్లింపుదారుల పన్ను లావాదేవీలను నిషేధించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు, డిఆర్ఓ, రిజిస్ట్రేషన్ అధికారి, సబ రిజిస్టర్ ఆధ్వర్యంలో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచించారు. దీని ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ప్రభుత్వ పన్నులు సకాలంలో చెల్లించాలి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను 31.3.26వ తేదీ లోపల ప్రణాళిక ప్రకారం అన్ని శాఖలు సమన్యంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, జాయింట్ కమిషనర్ కమర్షియల్ టాక్స్ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పరదేశి నాయుడు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో నందమూరి కళ్యాణ్‌రామ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు మంగళవారం సినిమా హీరో నందమూరి కళ్యాణ్ రామ్ విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానించి రాహు కేతు పూజలు, అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఏపీఆర్ఓ రవి , ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి. తెలుగుదేశం పార్టీ నాయకులు నాగమల్లి దుర్గాప్రసాద్, బాలాజీ రెడ్డి పాల్గొన్నారు.



## చంద్రగిరిలో గంజాయి కలకలం





**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరిలో గత కొన్ని సంవత్సరాల గంజాయి విక్రయాలు విస్తృతంగా జరుగుతున్నాయి. గతంలో దీనిపై పెద్ద దుమారం లేచిన విషయం విధితమే. దీనిపై పోలీసులు ప్రత్యేక దిష్టి సాధించారు. గంజాయి విక్రయాలపై సీఐ సురేష్ కుమార్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. దీంతో మంగళవారం ఉదయం పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిలో అక్రమంగా తరలిస్తున్న 22 కేజీల గంజాయిని పోలీసులకు చెందిన ముందస్తు సమాచారంతో స్వాధీనం చేసుకొని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరి యువకులను అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ మేరకు పూర్తి వివరాలను చంద్రగిరి పోలీస్ స్టేషన్లో మంగళ వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ సురేష్ కుమార్ మీడియాకు తెలిపారు. తిరుపతి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నామని చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ తెలిపారు. చంద్రగిరిలో అక్రమంగా రవాణా చేస్తున్న 22 కేజీల గంజాయిని ఈరోజు స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలో గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నదన్న సమాచారంతో పోలీసుల అప్రమత్తమయ్యారు. చంద్రగిరిలో పోలీసులు గంజాయి అక్రమ రవాణ చేస్తున్న లాలు శశికుమార్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకొని వీరి నుంచి 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ సురేష్ మాట్లాడుతూ ఆరు లక్షల రూపాయలు విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నామని, గంజాయి ఎవరు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని, వినియోగించిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. అరెస్టయినా ఇద్దరు నిందితులు గతంలో గంజాయి అమ్మకాలు జరిపే వారిని ఆయన వెల్లడించారు. ఈ రెండు పట్టుకునేందుకు కృషి చేసిన పోలీస్ సిబ్బందిని అయన అభినందించారు.




## రౌడీల హల్ చల్.. కిడ్నాప్ కలకలం..!





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** ఎంబియు యూనివర్శిటీలో జరుగుతున్న అక్రమాలపై ధర్నా నిర్వహించడానికి వెళ్తున్న విద్యార్థి సంఘం నేతలను కిడ్నాప్ చేసిన ఘటన మంగళవారం కలకలం సష్టించింది. కలెక్టరేట్‌కు వెళ్తున్న క్రమంలో సుమారు 30 మంది గుర్తు తెలియని వ్యక్తులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్ఎఫ్ఐ ఎస్వీ యూనివర్శిటీ నాయకుడు వినోద్‌లను కిడ్నాప్ చేసి ఎత్తుకెళ్లడంతో, విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. వివరాల్లోకెళితే.. చంద్రగిరి మండలంలోని మోహన్‌భాబు యూనివర్శిటీలో గత కొంత కాలంగా విద్యార్థుల వద్ద నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారంటూ ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఎంబియులో జరుగుతున్న అక్రమాలపై విద్యార్థి సంఘం నాయకులు మంగళవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టేందుకు పయనమయ్యారు. ఈ క్రమంలో కలెక్టరేట్ సమీపంలో గుర్తు తెలియని వాహనాల్లో వచ్చిన సుమారు 30 మంది ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్ఎఫ్ఐ ఎస్వీ యూనివర్శిటీ నాయకుడు వినోద్‌లను కిడ్నాప్ చేసి ఎత్తుకెళ్లిపోవడం కలకలం రేపింది. సమాచారం అందుకున్న విద్యార్థి సంఘాలు, సీపీఎం నేతలు తిరుచానూరు పోలీసు స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పెద్ద ఎత్తున స్టేషన్ ముందు బైఠాయించి, ధర్నాకు దిగారు. మోహన్‌బాబు యూనివర్శిటీలో జరుగుతున్న అక్రమాలపై నిరసనలు చేస్తే కిడ్నాప్ చేయడంపై సీపీఎం జిల్లా నాయకులు కందారపు మురళి మండిపడ్డారు. విద్యార్థి సంఘం నేతలకు ఎలాంటి హాని జరిగినా పెద్ద ఎత్తున ఉధ్యమిస్తామంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఏఎస్పీ రవి మనోహరాచారి ఘటన స్థలానికి చేరుకుని, విద్యార్థి సంఘాలు, సీపీఎం నేతలతో చర్చించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బందాల ద్వారా కిడ్నాపైన వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. ఈ మేరకు సీపీఎం నాయకుడు కందారపు మురళి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గంటల వ్యవధిలో కేసు చేధింపు విద్యార్థి సంఘాల నేతలను కిడ్నాప్ చేసిన ఘటన కలకలం సష్టించడంతో ఎస్పీ సుబ్బరాయుడు పోలీసుల శాఖను అప్రమత్తం చేశాడు. ఏఎస్పీ రవి మనోహరాచారి ఆధ్వర్యంలో పోలీసులు బందాలుగా ఏర్పడి కిడ్నాప్‌కు గురైన అక్బర్, వినోద్‌లను రక్షించారు. నారావారిపల్లి సమీపంలోని ఓ మారుమూల ప్రాంతంలో విద్యార్థి నాయకులపై దాడికి పాల్పడి, తీవ్రంగా గాయపరిచి వదిలి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని రక్షించడంతో పాటు కిడ్నాప్‌కు పాల్పడిన ముగ్గురును అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కిడ్నాప్‌కు వినియోగించిన వాహనాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. కిడ్నాప్ చేసిన వారితో పాటు చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సమగ్రమైన దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

**నేడు విద్యార్థి సంఘాల నిరసన**

మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమాలను అధిక ఫీజుల ను ప్రశ్నించినందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయ కులు కిడ్నాప్ చేసిన నేపథ్యంలో బుధవారం ఎస్వీ యూని వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద మోహన్ బాబు మంచు విష్ణు లో అరెస్టు చేసి ఎంబియూ యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని నిరసన చేపట్టనున్నట్లు ఐక్య విద్యార్థి సంఘాల నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని విద్యార్థి సంఘాలు నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

**రుయాలో బాధితులకు చికిత్స**

మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్ల చేతలో కిడ్నాప్ గురైనా ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్ వినోదులకు రుయా ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. కిడ్నాప్ గురైన విద్యార్థి నాయకులను బౌన్సర్లు ఇష్టారాజ్యంగా దాడి చేసి గాయపరిచినట్లు విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. బాధితులకు చేతులపై, వెన్నుముక తలపై కడుపు ప్రాంతాలలో పెద్ద ఎత్తున గాయాలైనట్లు ప్రాథమికంగా గుర్తించారు. మరిన్ని పరీక్షల అనంతరం బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు వెల్లడించనున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి సంఘం నాయకులను సిఐటియు నాయకులు కందారపు మురళి, సిపిఎం నాయకులు వందవాసు నాగరాజు, నాగ వెంకటేష్ పరామర్శించారు.



## ఆఫీసు ఉందా.. మూతపడిందా?

మొదటిపేజీ తరువాయి

"మా పంటలు ఎండిపోతుంటే, మాకు సలహాలు ఇచ్చే నాథుడే లేరా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**నిత్యం ఇదే తంతు**

గత కొన్ని రోజులుగా ఈ కార్యాలయం పని వేళల్లో కూడా మూతపడి ఉండటంపై రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది తమకు నచ్చినప్పుడు రావడం, నచ్చినప్పుడు వెళ్లిపోవడం ఇక్కడ పరిపాటిగా మారింది.

ఉదయం 10 గంటలకే కార్యాలయం తెరుచుకోవాల్సి ఉండగా, మధ్యాహ్నం కావస్తున్నా అటెండర్ నుండి ఉన్నతాధికారి వరకు ఎవరి జాడ లేకపోవడం గమనార్హం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్యాలయం తెరిచి ఉండాల్సిన సమయంలో, నాయుడు పేట వ్యవసాయ శాఖ కార్యాలయం నిర్మానుష్యంగా కనిపిస్తోంది. గంటల తరబడి వేచి చూసినా కనీసం కింది స్థాయి సిబ్బంది కూడా రాకపోవడం అధికారుల అహంకారానికి నిదర్శనమని రైతులు మండిపడుతున్నారు. వేచి చూద్దాం ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232




## గొప్ప విజ్ఞాన కళ సంగీత గేయ ధార

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలుగు సాహిత్యంలో అవధానం ఒక విశిష్ట ప్రక్రియ అని అందులో సంగీత గేయ ధార ఒక వినూత్న ప్రక్రియ అని, అవధాని జ్ఞాపకశక్తిని, నైపుణ్యాన్ని ఆవిష్కరించే గొప్ప విజ్ఞాన కళ అని, భగవద్గీత కేవలం పారాయణం చేసే గ్రంథమే కాదు జీవితంలో ఆచరించదగిన మహా గ్రంథమని పలువురు ప్రముఖులు కొనియాడారు. భారతీయ విద్యాలయ భవన్ తిరుపతి కేంద్రం వారి ఆధ్వర్యంలో నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ క్రీడా మైదానంలో 18వ పుస్తక ప్రదర్శనలో భాగంగా మంగళవారం శివాజీ మహారాజు వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్, భూమన్ హాజరై పుస్తక ప్రదర్శన కన్వీనర్, భారతీయ విద్యా భవన్ సంచాలకులు కోశాధికారి డాక్టర్ నడింపల్లి సత్యనారాయణ రాజుతో కలిసి డాక్టర్ డాక్టర్ వెలుగోటి భాస్కర సాయి కృష్ణ యాచేంద్ర సిద్ధాంత గ్రంథం' కవిత్రయ శ్రీకృష్ణ దర్శనము' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు.

## కలెక్టర్ సార్ మా ఇంటి స్థలాలు మాకు ఇప్పించండి

**రేణిగుంట, మేజర్ న్యూస్:** భూ అక్రమార్కుల నుండి మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ను ఆశ్రయించిన రేణిగుంట కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు. శుక్రవారం రేణిగుంటలో పర్యటించిన ఆయనకు కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు ఈయూనియన్ సభ్యులు. రేణిగుంట మండలం గ్రామపంచాయతీ పరిధిలో 1992 సం॥లో సర్వే నెం.724లో 2.1/2 సెంటు లెక్కన 62 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేశారు. ఆ స్థలంపై కన్నేసిన కొంతమంది భూబకాసురులు రౌడీ మూకలతో బెదిరింపులకు పాల్పడుతు మా స్థలంలో దౌర్జన్యంగా రూములు కట్టి మాపైకి దాడులకు పాల్పడుతున్నారు అని వారిపై తగిన చర్యలు తీసుకొని మా ఇంటి స్థలాలు మాకు ఇప్పించాలి అని కోరారు.



## పాపాట్ రావ్ ను సత్కరించిన బి ఎం జి రెడ్డి బృందం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన మహారాష్ట్ర షిరిడి మేయర్ పాపాట్ రావ్ ఘనంగా సత్కరించిన రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎం జి రెడ్డి మరియు మిత్ర బృందం. తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో రేణిగుంటలో మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రియా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ లక్ష్మీపతి రాయల్, తెలుగుదేశం యువత రాజా, భరత్, తులసి, ఢిల్లీ, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ నాయకులపై ఫిర్యాదు చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మోహన్ బాబు విశ్వవిద్యాలయం లో జరుగుతున్న వివాదంపై యూనివర్సిటీ సిబ్బంది ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్ వినోదులపై చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాట్సాప్ లో వచ్చిన మెసేజ్లను పోలీసులకు అందించారు. తమను ఎస్ఎఫ్ఐ నాయకులు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని పోలీసు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.

## ఎ. రెడ్డప్ప రెడ్డి కుటుంబానికి అండగా ఉంటా : పెద్దిరెడ్డి



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:-** వైయస్సార్సీపి నాయకులు ఎ. రెడ్డప్ప రెడ్డి(75) కుటుంబానికి తాను అండగా ఉంటానని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం గానుగ చింత గ్రామపంచాయతీ మారంరెడ్డిగారి పల్లెలో రెడ్డప్పరెడ్డి కుటుంబ సభ్యులు కుమారుడు యుగంధర్ రెడ్డి, కుమార్తెలు వసుంధర,రాణిరత్న, సురేఖలను పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి చిచ్చిలి రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ శేఖర్ బాబు, వైయస్సార్సీపి నాయకులు రామకృష్ణ నాయుడు, కుమార్ నాయుడు, సదాశివరెడ్డి, రెడ్డిశేఖర్ రెడ్డి, సురేంద్ర నాయుడు, బాబు, నాగరాజ, ఉమాపతి రెడ్డి, రాజా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడులకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్ : బీసీలను పావులుగా వాడుకుంటున్న టీడీపీ, వైసీపీ

- తిరుమలలో ప్రక్షాళన జరగాలి
- బీసీలకు 44% రిజర్వేషన్లు ఇవ్వాలి
- బీసీల హక్కుల కోసం బరిలోకి.. 22న బిసి మహాగర్జన
- బీసీ రక్షణ చట్టం ఏమైంది టిడిపి, వైసిపిలు బీసీ ద్రోహులే..
- 44% రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదు
- టీటీడీ డెయిరీ పెడితే వెయ్యి గోవులు, 22 ఎకరాల భూమి ఇస్తా
- పాలకుల ఒత్తిడితోనే పీఠాధిపతులు మౌనం
- దాడులు, హత్యలకు ఏపీ కేరాఫ్ అడ్రస్‌గా మారింది
- తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ది ప్రెస్ లో బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఫైర్




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై, దోపిడీపై తమ పోరాటం రాజీలేకుండా కొనసాగుతుందని భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో ఆయన పాల్గొని, మీడియా ప్రతినిధులు అడిగిన పలు కీలక ప్రశ్నలకు సమాధానమిచ్చారు. 2023 జూలై 23న స్థాపించిన బిసివై పార్టీ, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.

**బీసీలపై దాడులు.. రెండు పార్టీల వైఫల్యం:** గత పదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ హత్యలు, దాడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని రామచంద్రయాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా జగన్ ప్రశ్నించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. టీడీపీ, వైసీపీ బీసీలను కేవలం పావులుగా వాడుకుంటున్నాయని, వారి ఓట్లతో గెలిచి వారిని విస్మరిస్తున్నాయని విమర్శించారు.

**తిరుమల పవిత్రత.. ప్రభుత్వాల నిర్లక్ష్యం :** తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారం తనను తీవ్రంగా బాధించిందని రామచంద్రయాదవ్ అన్నారు. కలియుగ దైవం విషయంలోనే ఇలా జరుగుతుంటే, మిగతా విషయాల్లో పరిస్థితి ఎలా ఉందోనని అనుమానం వ్యక్తం చేశారు. తిరుమలను ఆధ్యాత్మిక కోణంలో కాకుండా రాజకీయ, వ్యాపార కోణాల్లో చూస్తున్నారని, తక్షణమే ప్రక్షాళన జరిగి, స్వతంత్ర వ్యవస్థగా మారాలని డిమాండ్ చేశారు. స్వామివారి కళ్లు వారంలో ఆరు రోజుల పాటు మూసి ఉంచడం ఏ శాస్త్రంలోనూ లేదని, దీనిపై మాట్లాడటానికి చాలామంది భయపడుతున్నారని అన్నారు. దర్యాప్తు సంస్థలపై ఒత్తిడి కారణంగానే ప్రభుత్వానికి అనుకూల నివేదికలు వస్తున్నాయని ఆరోపించారు.

టీటీడీకి డెయిరీ పెడితే వెయ్యి గోవులు, పుంగనూరులో 22 ఎకరాల భూమి ఇస్తా కల్తీ నెయ్యి సరఫరా చేసిన కంపెనీలను సిఫారసు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా టీటీడీ సొంతంగా డెయిరీని ఏర్పాటు చేయాలని సూచించారు. టీటీడీ డెయిరీ ఏర్పాటు చేస్తే, తాను వెయ్యి గోవులను విరాళంగా ఇస్తానని ప్రకటించారు. ఒకవేళ పుంగనూరులో కూడా ఆ డెయిరీ శాఖను ఏర్పాటు చేస్తే, తన 22 ఎకరాల భూమిని సైతం ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. గత ఏడాది పాదయాత్రతో తిరుమలకు వెళ్లి గోవులు ఇస్తానన్నా టీటీడీ ఇప్పటివరకు స్పందించలేదని గుర్తుచేశారు. ప్రభుత్వాల ఒత్తిడి వల్లే మఠాధిపతులు, పీఠాధిపతులు ఈ విషయాలపై స్పందించడం లేదని, వారంతా తిరుపతి కేంద్రంగా ఒక సదస్సు ఏర్పాటు చేసి హిందూ ధర్మ పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు... పుంగనూరులో అభివృద్ధి శూన్యం**

గత ఐదేళ్లలో స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూములు దోచుకోవడంపై పెట్టిన దృష్టి, నియోజకవర్గ సమస్యలపై పెట్టలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా పుంగనూరులో అభివృద్ధి జరగలేదని, దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని అన్నారు.

**స్వతంత్ర రాజకీయాలే మా పంథా:** బిసివై పార్టీ ఏ పార్టీకి తోక పార్టీగా ఉండదని, తన ప్రాణం ఉన్నంతవరకు ఏ పార్టీలో విలీనం కాదని రామచంద్రయాదవ్ తేల్చిచెప్పారు. ప్రత్యామ్నాయ పార్టీగానే కొనసాగుతుందని, అందుకు మానసికంగా సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 31, ప్రస్తుత కూటమి అధికారంలోకి వచ్చాక 16 అక్రమ కేసులు బనాయించారని, అవన్నీ తప్పుడు కేసులేనని అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబే చెప్పారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి బాలు, కార్యవర్గ సభ్యులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఈ-పంటలో రైతులే నమోదు చేసుకోవచ్చు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ఈ-పంట నమోదులో స్వయంగా నమోదు చేసుకోవటానికి ప్రభుత్వం రైతులకు వెసులుబాటు కల్పించిందని మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భారతి అన్నారు. ఈ సందర్భంగా కొత్తూరు లోని పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు తాను సాగు చేస్తున్న పంటలను విధిగా ఈ-పంటలో నమోదు చేసుకోవాలి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ 2.0 మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ చేసి, ఎంపీఐఎన్ సెట్ చేసుకోవాలి. ఆధార్ ఆధారంగా వెబ్‌ల్యాండ్ (ఆర్వోఆర్)తో అనుసంధానమైన రైతు భూ కమతాలు యాప్‌లో కనిపిస్తాయి. పంట నమోదు స్థితిగతులపై రైతులకూ సమాచారం ఇస్తారు. ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా ఆర్‌ఎస్‌కే సిబ్బంది వివరాలన్నీ పరిశీలించి, ఆమోదిస్తారు. వివరాలు సరిగ్గా లేకపోతే గ్రీవెన్స్‌లో నమోదుకు అవకాశం ఇస్తారు. ఈ సౌకర్యాన్ని స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు వినియోగించుకోవచ్చు' అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ ఘణాంక అధికారి ప్రసన్న,గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీలపై దాడి చేస్తే.. ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లే

**యర్రావారి పాలెం (చిన్నగొట్టిగల్లు), మేజర్ న్యూస్:** బీసీ లపై దాడి చేస్తే.. ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింహాల మోహన పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి జోగి రమేష్ ఇళ్లపై టీడీపీ అల్లరి మూకలు దాడులు చేయడం దారుణం అన్నారు. అలాగే అంబటి రాంబాబు ఇంటి పైన దాడులు చేయడం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 18 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా అనేక దాడులు చేసిందన్నారు. కక్షపూరితంగానే బీసీలపై కూటమి ప్రభుత్వం దాడులు చేస్తోందని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం రాష్ట్రంలో బీసీలపై అనేక దాడులు జరుగుతున్నాయని, రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులపాలు చేస్తున్నారన్నారు. పేదలకు ఉపయోగపడే వ్యవస్థలన్నీ కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.



## మోడల్ మార్కెట్ ఏర్పాటుకు పడ్డ తొలి అడుగు

**33 ఎకరాల స్థలాన్ని ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించిన రైతులు, వ్యాపారులతో పాటు ప్రజల అభిప్రాయాలు సేకరించాలి**



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు ఇంటిగ్రేటెడ్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. ఆ మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ గుంటూరు చెందిన డిలైట్ కన్సల్టెన్సీ టీమ్ సభ్యులు, ఉన్నతాధికారులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డితో కలిసి క్యాటిల్ ఫామ్ వద్దనున్న 33 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న మార్కెట్ స్థలాన్ని సైతం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. గతవారం క్యాబినెట్లో కొత్త మార్కెట్ ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఎమ్మెల్యే ఈ అంశంపై ప్రత్యేక చొరవ చూపడంతో మార్కెటింగ్ శాఖ అధికారులు ఇక్కడికి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా తొలుత ఎమ్మెల్యే తన కార్యాలయంలో అధికారులతో ఈ విషయమై సమీక్ష నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. నూతన మార్కెట్ ఏర్పాటుతో ప్రస్తుతం ఉన్న మార్కెట్ స్థలాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. మార్కెట్ తరలింపు అనంతరం ఇక్కడి స్థలంలో కోల్డ్ స్టోరేజిలను ఏర్పాటు చేసి రైతుల పంటలను నిల్వ చేయడమే గాక శుద్ధి అనంతరం ప్యాకింగ్ చేసి నేరుగా పెద్ద పెద్ద మాల్స్ కు తరలించేలా ఆలోచన చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణంతో మార్కెట్ కు మంచి ఆదాయం చేకూరుతుందని నిర్ణయించారు. ఆ దిశగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని అధికారులు తెలియజేయగా ప్రస్తుతం ఉన్న భవనాలకు అనుగుణంగా అభివృద్ధి జరిగేలా చూడాలని వారికి తెలిపారు. మార్కెట్ స్థల పరిశీలనకు వచ్చిన వారిలో మార్కెటింగ్ శాఖ ఏడి పరమేశ్వరన్, హార్టికల్చర్ ఏడి కోటేశ్వరరావు, హార్టికల్చర్ ఆఫీసర్ మౌనిక, డి ఈ.ఈ వినోద్ కుమార్, గంగవరం తహసిల్దార్ రేఖా రెడ్డి, సర్వేయర్ రవికుమార్, ఏఎంసీ సెక్రటరీ సంజీవ్ కుమార్, గుంటూరు డిలైట్ కన్సల్టెన్సీ టీం సభ్యులు రాఘవేంద్ర, వివేక్ లతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ దిలీప్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ వెంకట ముని రెడ్డి, డైరెక్టర్ నదీమ్ లతోపాటు పలువురు అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంచనాల కమిటీ దృష్టికి నియోజకవర్గ సమస్యలు.. ఎంఎల్ఏ




గూడూరు, మేజర్‌న్యూస్ నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అంచనాల కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన అంచనాల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంఎల్ఏ మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమైనా రైతులు సరిపడా యూరియా అందించడంలో అధికారులు విఫలమైనారని పేర్కొన్నారు. గూడూరు, చిల్లకూరు మరియు కోట మండలాలలో రైతులకు యూరియా కొరత ఉందని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఆర్‌ఎస్‌కెల ద్వార పంపిణీ చేస్తున్న యూరియా కి రైతులు ఎప్పటికప్పుడు నగదు చెల్లించిన ప్పటికీ సరిగా అందడం లేదని సకాలములో అందించేలా చర్యలు తీసుకోవాలని కమిటీకి తెలిపారు. గూడూరు ఏరియా హాస్పిటల్ నందు కరోన అనంతరం ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేశారని అయితే కొద్ది రోజులకే మూలన పడడంతో దాన్ని పట్టించుకునే నాథుడు కరువైనారని పేర్కొన్నారు. ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసినప్పటి నుండి సరిగా పనిచేయక హాస్పిటల్ కొచ్చే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. నిరుయోగంగా ఉన్న ప్లాంట్‌కు మరమ్మతులు చేయించి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలనీ సమావేశంలో కోరారు. అదే విధంగా గూడూరు ప్రాంతీయ ఆసుపత్రికి నూతన భవనాలకు 2021 సంవత్సరంలో రూ.21 కోట్లతో ఒక కాంట్రాక్టు తీసుకున్న గుత్తేదారు రెండు సంవత్సరాలలో పూర్తి చేసి అందించాల్సి ఉన్నా ఇప్పటికి అందించలేదన్నారు. పాత ఆసుపత్రి భవనాలు శిదిలావస్థలో ఉండుట వలన హాస్పిటల్ కొచ్చే ప్రజలు మరియు సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నూతన భవనాలను త్వరగా పూర్తి చేసి అందించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎల్సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ గత సమావేశంలో ఇచ్చిన సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నించారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంఎల్ఏలు, అంచనా కమిటీ చైర్మెన్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఈ-పంటలో రైతులే నమోదు చేసుకోవచ్చు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ఈ-పంట నమోదులో స్వయంగా నమోదు చేసుకోవటానికి ప్రభుత్వం రైతులకు వెసులుబాటు కల్పించిందని మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భారతి అన్నారు. ఈ సందర్భంగా కొత్తూరు లోని పంట పొలాలను వారు పరశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు తాను సాగు చేస్తున్న పంటలను విధిగా ఈ-పంటలో నమోదు చేసుకోవాలి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ 2.0 మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ద్వారా తమ పంటలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ ఘణాంక అధికారి ప్రసన్న,గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్ పాల్గొన్నారు.

## రామచంద్ర పుష్కరిణి కట్ట కూరగాయల మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా ముర్తుజా



**తిరుపతి, మేజర్‌న్యూస్:** రామచంద్ర పుష్కరిణి కట్టపై నున్న కూరగాయల మార్కెట్, వ్యాపారుల సంఘం అధ్యక్షునిగా కే ఎస్ ముర్తుజా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం రామచంద్ర పుష్కరిణి కట్టపై నున్న కూరగాయల మార్కెట్ లో నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం జరిగింది. ఈ ఎన్నికల్లో ముర్తుజాను అధ్యక్షునిగా, పి ఖాదర్ వలి ని వైస్ ప్రెసిడెంట్ గా, ఎస్ సురేష్ కార్యదర్శిగా, జి చిన్నబ్బ జాయింట్ సెక్రెటరీగా, ఎస్ కృష్ణమూర్తి కోశాధికారిగా, ఆర్ హనుమంతు గౌరవ సలహాదారులుగా మార్కెట్లోని వ్యాపారస్తులు అందరూ కలసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముర్తుజాతో పాటు నూతన కార్యవర్గ సభ్యులను అందరూ అభినందించారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన కె ఎస్ ముర్తుజా మీడియాతో మాట్లాడుతూ రామచంద్ర పుష్కరిణి కట్ట పైనున్న కూరగాయల మార్కెట్ లో వ్యాపారులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కూటమి నాయకుల దృష్టికి తీసుకెళ్లి మార్కెట్లోని సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపుతామని మనమంతా ఐక్యంగా ఉంటే ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. మార్కెట్లోకి ఇతర వ్యాపారస్తులు రాకుండా కట్టడి చేసుకొని మనమంతా ఐక్యంగా దళారుల బెడద లేకుండా చూసుకున్నప్పుడే మన మార్కెట్ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు.

## విద్యార్థి సంఘాలు నేతలు కిడ్నాప్ హేయం

### - సిపిఎం నేత అంగేరి పుల్లయ్య



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రంగంపేట శ్రీవిద్యానికేతన్ లో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ నాయకుడు వినోద్ లపై యాజమాన్యం దాడికి దిగి కిడ్నాప్ చేయడం హేయమైన చర్యని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి, కిడ్నాప్ కు వ్యతిరేకంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విద్యానికేతన్ లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లి, తండ్రులు ఆరోపిస్తున్నారని పుల్లయ్య తెలిపారు. ప్రశ్నిస్తే విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి సమస్యలపై ఆందోళన చేపట్టేందుకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసి కిడ్నాప్ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఇందుకు విద్యానికేతన్ వ్యవస్థాపకుడు మోహన్ బాబును, మంచు విష్ణును బాధ్యులను చేస్తూ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటుగా విద్యానికేతన్ లో విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం విచారణ జరిపించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్, వేణు, వెంకటేష్, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంటలో రైతులే నమోదు చేసుకోవచ్చు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ఈ-పంట నమోదులో స్వయంగా నమోదు చేసుకోవటానికి ప్రభుత్వం రైతులకు వెసులుబాటు కల్పించిందని మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భారతి అన్నారు. ఈ సందర్భంగా కొత్తూరు లోని పంట పొలాలను వారు పరశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు తాను సాగు చేస్తున్న పంటలను విధిగా ఈ-పంటలో నమోదు చేసుకోవాలి. పంట నమోదు సమయంలో 20 మీటర్ల జియో రిఫరెన్స్ హద్దులతో పొలంలో ఫోటో తీసుకోవాలి. ఇందుకోసం రైతు తప్పనిసరిగా పొలంలోనే ఉండాలి. నమోదు చేసిన సమాచారాన్ని సంబంధిత ఆర్ఎస్కె సహాయకుడి ధ్రువీకరణ కోసం పంపుతారు. పంట నమోదు స్థితిగతులపై రైతులకూ సమాచారం ఇస్తారు. ఏపీఏఐఎమ్స్ యాప్ ద్వారా ఆర్ఎస్కే సిబ్బంది వివరాలన్నీ పరిశీలించి, ఆమోదిస్తారు. వివరాలు సరిగ్గా లేకపోతే గ్రీవెన్స్‌లో నమోదుకు అవకాశం ఇస్తారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవశాఖ ఘణాంక అధికారి ప్రసన్న,గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్ పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో సామూహిక వందేమాతరం గీత ఆలపన




**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్.** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిత్తూర్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాగయ్య కళాక్షేత్రంలో వందేమాతరం స్వేచ్ఛ మంత్రం పేరుతో వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సుమారు 1000 మంది విద్యార్థులతో సామూహిక వందేమాతరం ఆలపించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు శాసనసభ్యులు గురుజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు నాగరికతను దోచుకోవడానికి వచ్చిన తెల్లదొరలను ఇక్కడ నుంచి తరిమికొట్టడానికి జాతీయ నాయకులు వందేమాతరాన్ని మంత్రంగా చేసుకొని భారతావని దాస్యపు శృంకలాలు విడిపించారని రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో సామూహిక వందేమాతరం పూర్తిగా ఆలపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెంకట రమణయ్య విశిష్ట అతిథి చిట్టిబాబు, ఆత్మీయ అతిథి ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘ చలక్ రవీంద్రనాథ్, ఏబీవీపీ తిరుపతి విభాగ్ సంఘటన మంత్రి సత్యనారాయణ ఏబీవీపీ నాయకులు విష్ణు, చైత్రేష్ రెడ్డి ,చరణ్, నవీన్, యశ్వంత్, నాని, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు రెడ్డి మస్తాన్ హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం గిరింపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సంస్కరణలు అమలు చేస్తూ విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి అభిరుచులు, ఆశయాలు అడిగి తెలుసుకున్నారు. 20 మంది విద్యార్థులకు ఉచిత కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, కార్పొరేటర్ ఇందు, కూటమి నాయకులు నరేష్, అట్లూరి శ్రీనివాసులు, వరలక్ష్మీ, శీలావతి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కౌమార దశలో ప్రత్యేక జాగ్రత్తలు తప్పనిసరి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కౌమార దశలో విద్యార్థినిలు ప్రత్యేక జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, సమస్యలు ఎదురైన సమయంలో ఎలా ప్రవర్తించాలో మహిళా డీఎస్పీ ఎం.శ్రీలత సూచించారు. శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో తిరుపతి జిల్లా మహిళా పోలీస్ శాఖ శక్తి టీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి మహిళా డీఎస్పీ ఎమ్ శ్రీలత విచ్చేసి శక్తి టీం ప్రధాన ఉద్దేశాలని ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను ఉదాహరిస్తూ విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పాటుపడుతున్న శక్తి టీం పోలీసుల సూచనలు విద్యార్థులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ మహాదేవమ్మ, డాక్టర్ మీనా కుమారి, డాక్టర్ స్నేహలత, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం చైర్మన్ ప్రమాణ స్వీకారం జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** చిత్తూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా బుధవారం ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి అన్నమయ్య సర్కిల్ వద్ద జరుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఏర్పేడు అధ్యక్షులు నాగరాజు నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పున్నారావు, కామేష్ యాదవ్, ఏర్పేడు సింగల్ విండో అధ్యక్షుడు మహేష్ రెడ్డి, ఏర్పేడు ఎక్స్ వైస్ఎంపీపీ మురుగన్, పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, తులసి కుమార్ లు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను పర్యవేక్షించి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ప్రజలు వచ్చి విజయవంతం చేయాల్సిందిగా కోరారు.